RNI TEL TEL 2024/89323.

# జన సంఘర్షణ

మా లక్ష్యం సామాన్యుని పక్షం

తెలుగు దినపత్రిక

| నిజామాబాద్ Nizamabad | సంపుటి : 03 Vol: 03 | సంచిక : 39 Vol: 39 | ఫిబ్రవరి 25 బుధవారం 2026 February 25 Tuesday 2026 | ఎడిటర్ : రాచమల్లు మాధవి Editor : rachamallu madhavi | పేజీలు 08 Pages 08 | వెల : రూ. 6.00 Cost: Rs 6.00 |
|---|---|---|---|---|---|---|

# నేటి నుంచే ఇంటర్ పరీక్షలు

- విద్యార్థులకు 5 నిమిషాల గ్రేస్ పీరియడ్



**హైదరాబాద్ జన సంఘర్షణ :** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా బుధవారం (ఫిబ్రవరి 25) నుంచి ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఇందుకు సంబంధించి ఇంటర్ బోర్డు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. బుధవారం ప్రథమ సంవత్సరం, గురువారం నుంచి ద్వితీయ సంవత్సరం పరీక్షలు జరగనున్నాయి.

పరీక్షల ముఖ్యాంశాలు:

మొత్తం విద్యార్థులు: 9.97 లక్షల మంది (ఫస్టియర్: 4,89,126; సెకండియర్: 5,07,949). పరీక్షా కేంద్రాలు: రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లో 1,495 కేంద్రాలు. సమయం: ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు. 5 నిమిషాల వెసులుబాటు -- అధికారుల సమీక్ష ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు మంగళవారం జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కీలక నిర్ణయాలను వెల్లడించారు: ఆలస్యమైనా అనుమతి: పరీక్షా సమయం ముగిసిన తర్వాత కూడా 5 నిమిషాల వరకు విద్యార్థులను కేంద్రంలోకి అనుమతిస్తారు. అయితే విద్యార్థులు అరగంట ముందే చేరుకోవడం శ్రేయస్కరమని సూచించారు.

పకడ్బందీ నిఘా: ప్రతి ప్రశ్నపత్రానికి ప్రత్యేక కోడ్, సీరియల్ [illegible] పరీక్షకు 15 నిమిషాల ముందు మాత్రమే పేపర్లు ఓపెన్ చేయాలి. సౌకర్యాలు: ఏ విద్యార్థి కింద కూర్చుని పరీక్ష రాయకూడదని, అందరికీ బెంచీలు, తాగునీరు, విద్యుత్, టాయిలెట్

➤ మిగతా 2వ పేజిలో..

# అమెరికా ఒత్తిడికి ప్రధాని లొంగిపోయారు

## కిసాన్ మహాచౌపాల్‌లో రాహుల్ గాంధీ ధ్వజం



**భోపాల్ జన సంఘర్షణ :** భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందంపై లోక్‌సభ విపక్ష నేత రాహుల్ గాంధీ మరోసారి కేంద్ర ప్రభుత్వంపై విమర్శల దాడిని తీవ్రతరం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ అమెరికా ఒత్తిడికి తలవంచి దేశ ప్రయోజనాలను పణంగా పెట్టారని ఆయన ఆరోపించారు. మంగళవారం భోపాల్‌లో జరిగిన కాంగ్రెస్ 'కిసాన్ మహాచౌపాల్' కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఒప్పందంపై తీవ్ర ఆరోపణలు: ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ, భారతీయుల కీలకమైన డేటాను ప్రధాని అమెరికాకు

➤ మిగతా 2వ పేజిలో..

# ఏఐ సమ్మిట్‌లో నిరసన

## యూత్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు చిబ్ అరెస్ట్

**న్యూఢిల్లీ జన సంఘర్షణ :** దేశ రాజధానిలోని భారత్ మండపంలో జరుగుతున్న ప్రతిష్టాత్మక 'ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026' వేదికగా యూత్ కాంగ్రెస్ చేసిన నిరసన కలకలం రేపింది. ఈ ఘటనకు సంబంధించి యూత్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఉదయ్ భాను చిబ్‌ను ఢిల్లీ పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు. గత గురువారం సమ్మిట్ ఎగ్జిబిషన్ హాల్‌లోకి చొరబడిన ఐదుగురు యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు ఒక్కసారిగా తమ షర్టులు విప్పేసి నిరసన తెలిపారు. భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, ప్రధాని మోదీపై ఆరోపణలు ఉన్న టీ-షర్టులను ప్రదర్శించారు. అంతర్జాతీయ స్థాయిలో ప్రతినిధులు హాజరైన ఈ వేదికపై ఇలాంటి నిరసన చేపట్టడంపై భద్రతా సిబ్బంది వెంటనే స్పందించి వారిని బయటకు

➤ మిగతా 2వ పేజిలో..

# కల్తీ నెయ్యి దోషులను వదిలే ప్రసక్తే లేదు

## అసెంబ్లీలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ధ్వజం



**అమరావతి జన సంఘర్షణ** తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం కల్తీ వ్యవహారంపై ఆంధ్రప్రదేశ్ శాసనసభలో జరిగిన చర్చలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కల్తీ నెయ్యి సరఫరాలో దోషులు ఎవరైనా సరే కఠిన శిక్ష పడాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వంపై, వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వైఖరిపై

➤ మిగతా 2వ పేజిలో..

# మావోయిస్టులకు ఎదురుదెబ్బ

## డీజీపీ ముందు నలుగురు అగ్రనేతల లొంగుబాటు



**హైదరాబాద్ జన సంఘర్షణ :** తెలంగాణలో మావోయిస్టు పార్టీకి కోలుకోలేని దెబ్బ తగిలింది. దశాబ్దాల కాలంగా అజ్ఞాతంలో ఉంటూ పార్టీని నడిపిస్తున్న నలుగురు కీలక అగ్రనేతలు మంగళవారం రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి సమక్షంలో లొంగిపోయారు. దాదాపు 40 ఏళ్ల అజ్ఞాత జీవితానికి స్వస్తి పలికి, వీరు జనజీవన స్రవంతిలో కలిశారు. లొంగిపోయిన కీలక నేతలు వీరే: పోలీసుల ముందు లొంగిపోయిన వారిలో పార్టీలోని అత్యున్నత

➤ మిగతా 2వ పేజిలో..

# అంబర్‌పేటలో ఘోరం

- హోటల్ యజమాని కుటుంబం ఆత్మహత్య
- ఆర్థిక ఇబ్బందులే కారణమని సూసైడ్ నోట్..

**హైదరాబాద్ జన సంఘర్షణ :** నగరంలోని అంబర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం తెల్లవారుజామున ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ప్రాణాలు తీసుకోవడం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ప్రముఖ 'ల్యాండ్‌మార్క్' హోటల్ యజమాని కుటుంబం ఈ దారుణానికి ఒడిగట్టింది. ఘటన వివరాలు: మృతులను హోటల్ యజమాని రామరాజు (55), ఆయన భార్య మాధవి (50), మరియు కుమారుడు శశాంక్ (24) గా పోలీసులు గుర్తించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తొలుత మాధవిని భర్త, కుమారుడు కలిసి ఊపిరాడకుండా చేసి చంపినట్లు

➤ మిగతా 2వ పేజిలో..

# గోదావరి పుష్కర ఏర్పాట్లపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నిజామాబాద్ అర్బన్: ఫిబ్రవరి 24 జన సంఘర్షణ




వచ్చే ఏడాది 2017 జూలై 23 నుండి ఆగస్టు 3 వరకు జరుగను న్న గోదావరి పుష్కరాలను పురస్కరించుకుని చేపట్టాల్సిన ఏర్పాట్లపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్ ఇలా త్రివారి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. రాష్ట్ర దేవాదాయ శాఖ శాఖ కార్యదర్శి శైలజా రామయ్యర్ సోమవారం వీడియో మా కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ ఇలా త్రిపారితో, ఇతర జిల్లా అధికారులతో పుష్కర ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. జిల్లాలోని గోదావరి పరీవాహక ప్రాంతాలైన కందకుర్తి, తాడ్ బిలోలి, కోస్లి, తుంగిని, బినోల, ఉమ్మెడ, పోచంపాడ్, సావెల్, తద్పాకల్, దోంచంద, గుమ్మిర్యాల్ వద్ద పుష్క ర ఘాట్లు ఉంటాయని, వీటితో పాటు అనువైన ఇతర గోదావరి పరీవాహక ప్రదేశాలను కూడా. క్షేత్రస్థాయిలో పరిశీలించి గుర్తించవ చ్చని అన్నారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా గోదావరి నది తీరంలో సౌకర్యాల కల్పన దిశగా పుష్కర ఘాట్ల వద్ద చేపట్టాల్సిన పనులను గుర్తించాలన్నారు. సీ అనంతరం కలెక్టర్స్ కలెక్టర్ ఇలా త్రిపాది తన ఛాంబర్ లో అధికారు లతో సమావేశం నిర్వహించారు. గత పుష్కరాలలో గోదావరి నదిలో పుష్కర స్థానం చేసిన భక్తుల సంఖ్య, భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన స్టాళ్లు, తాగునీరు, తాత్కాలిక గదులు, వాహనాల పార్కింగ్, భద్రత, రూట్ మ్యాప్ ఇతర ఏర్పాట్ల వివరాలను పరిశీలించి, అయా శాఖల వారీగా సమగ్ర వివరాలతో ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. భక్తులు పుణ్య స్నానాలు ఆచరించేందుకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేయాల్సి ఉన్నందున అన్ని అంశాలను నిశితంగా పరిశీలన జరపాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, ఆర్టీసీ ఆర్.ఎమ్ జ్యోత్స్న, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అకాల వర్షం కరాళ నృత్యం మొక్కజొన్న రైతుల కంట కన్నీరు

ఖమ్మం. సింగరేణి.ప్రతినిధి..జన సంఘర్షణ

ఖమ్మం జిల్లా సింగరేణి మండలం పరిధిలోని గుంపెళ్ల గూడెం గ్రామ పంచాయతీ లో రైతుల ఆవేదన హృదయ విదారకంగా మారింది. సోమవారం అర్ధరాత్రి వేళ కురిసిన అకాల వర్షం, భారీ ఈదురుగాలులతో వందల ఎకరాల్లో విస్తరించిన మొక్కజొన్న పంట పూర్తిగా నేలకూలిపోయింది. ఆరు నెలల శ్రమ క్షణాల్లో నేలమట్టం అవ్వడంతో రైతులు ఆవేదన చెందుతున్నారు. పంట కోత దశకు చేరుకున్న ఒక్క రాత్రిలో నేలపాలు కావడంతో రైతుల కళ్లలో కన్నీరు ఆగడం లేదు. నోటికి వచ్చిన అన్నం దూరమైందంటూ రైతుల వాపోతున్నారు. విత్తనం వేసిన రోజు నుంచి ప్రతి దశలోనూ జాగ్రత్తగా సాగు చేసిన పంట చివరి దశలో ఇలా దెబ్బతినడంతో రైతులు తీవ్ర నిరాశలో మునిగిపోయారు. ఎరువులు, పురుగుమందులు, కూలీల ఖర్చులు ఇలా అన్ని కలిపి ఎకరాకు లక్షల్లో పెట్టుబడి పెట్టినట్టు రైతులు చెబుతున్నారు. అప్పులు చేసి సాగు చేసిన పంట కళ్లముందే కూలిపోవడంతో "నోటికి వచ్చిన కూడు నేలపాలు అయింది" అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వందల ఎకరాల్లో భారీ నష్టం కుటుంబాలపై ఆర్థిక భారం

గ్రామ పరిసరాల్లో ఎక్కడ చూసినా నేలకూలిన మొక్కజొన్న మొక్కలే కనిపిస్తున్నాయి. గాలుల తీవ్రతకు మొక్కలు వాలిపోవడం, వర్షపు నీటిలో మునగడం వల్ల దిగుబడి పూర్తిగా తగ్గిపోయే ప్రమాదం ఉందని రైతులు చెబుతున్నారు. కొంతమంది రైతులు బ్యాంకు రుణాలు తీసుకోగా, మరికొందరు ప్రైవేట్ అప్పులు చేసి సాగు చేశారు. ఇప్పుడు పంట నష్టంతో అప్పులు ఎలా తీర్చాలనే ఆందోళన కుటుంబాలపై మబ్బుల్లా కమ్ముకుంది. ప్రభుత్వం వెంటనే స్పందించాలి రైతుల డిమాండ్. ఈ పరిస్థితుల్లో అధికారులు తక్షణమే గ్రామానికి వచ్చి పంట నష్టాన్ని అంచనా వేయాలని రైతులు కోరుతున్నారు. ప్రత్యేక సర్వే నిర్వహించి పూర్తి స్థాయి నష్టం లెక్కించాలి, ఎకరాకు తగిన పరిహారం ప్రకటించాలి, వ్యవసాయ రుణాలపై వడ్డీ మాఫీ చేయాలి, ఇన్‌పుట్ సబ్సిడీ వెంటనే అందించాలి, పంట బీమా క్లెయిమ్‌లు త్వరితగతిన పరిష్కరించాలి, ప్రకృతి వైపరీత్యాల ముందు రైతు అసహాయం, ప్రకృతి ఎప్పుడు ఎలా మారుతుందో తెలియని పరిస్థితుల్లో రైతు జీవితం రోజురోజుకు కష్టసాధ్యమవుతోంది. ఏడాది పొడవునా శ్రమించి పండించిన పంట ఒక్క వర్షంతో నాశనం కావడం



రైతుల జీవితాల్లో ఆర్థిక, మానసిక సంక్షోభాన్ని తెచ్చిపెడుతోంది. మహిళలు, వృద్ధులు పొలాల వద్ద నిలబడి కన్నీరు మున్నీరవుతుండటం హృదయ విదారకం. "రైతు బతికితేనే దేశం బతుకుతుంది" మాటల్లో కాకుండా కార్యరూపంలో చూపాలి. రైతు బతికితేనే గ్రామం బతుకుతుంది, గ్రామం బతికితేనే దేశం అభివృద్ధి చెందుతుంది. కాబట్టి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుని గుంపెళ్ల గూడెం రైతులను ఆదుకోవాలని గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు కోరుతున్నారు. రైతుల కష్టాన్ని గుర్తించి తక్షణ సహాయం అందిస్తేనే వారికి కొంత ఊరట కలుగుతుందని వారు ఆశిస్తున్నారు. అకాల వర్షం దెబ్బతో విలవిల్లాడుతున్న మొక్కజొన్న రైతులకు ప్రభుత్వం అండగా నిలవాలని సమాజం మొత్తంగా కోరుతోంది.

# వందేళ్ల కమ్యూనిస్టు పార్టీ సభను జయప్రదం చేయండి

- ఫిబ్రవరి 27న జరిగే కమ్యూనిస్టు పార్టీ (ప్రథమ మహాసభ) వందేళ్ల సభను జయప్రదం చేయండి.
- ఫిబ్రవరి 27న జరిగేకమ్యూనిస్టు పార్టీ (ప్రథమ మహాసభ
- సీపీఐ (యం-యల్) న్యూడెమోక్రసీ పార్టీ నాయకులు...



బోధన్: ఫిబ్రవరి 24( జన సంఘర్షణ )

భూమి,భుక్తి,విముక్తి నినాదంతో ముందుకొచ్చిన కమ్యూనిస్టు పార్టీ, తన వందేళ్ల ప్రయాణంలో ఎన్నో మహత్తర పోరాటాలు చేసిందని, దున్నేవానికే భూమి అనే విప్లవకర నినాదాన్నిచ్చి రైతాంగ ఉద్యమాలను చేసిందని సీపీఐ (యం-యల్) న్యూడెమోక్రసీ పార్టీ బోధన్ డివిజన్ నాయకులు సూర్య విటల్, ఆర్ గౌతం కుమార్ లు అన్నారు. ఫిబ్రవరి 27న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సీపీఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జరిగే కమ్యూనిస్టు పార్టీ ప్రథమ మహాసభకు వందేళ్ల సందర్భంగా నిర్వహించే బహిరంగ సభ పోస్టర్లను బోధన్ మండలం పెద్దమావంది గ్రామంలో ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా సీపీఐ యం యల్ న్యూడెమోక్రసీ బోధన్ డివిజన్ నాయకులు సూర్య విటల్, ఆర్ గౌతమ్ కుమార్ లు మాట్లాడుతూ మనదేశంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఏర్పడి, 1925లో తన మొదటి మహాసభను జరుపుకుని నేటికి (2025 డిసెంబర్) వందేళ్లు పూర్తయ్యాయని, దేశాన్ని బ్రిటిష్ వలస పాలకులు, ఫ్యూడల్ ప్రభువులు, సంస్థానాధీశులు, స్థానిక రాజులు పచ్చి నిరంకుశంగా పాలన సాగిస్తున్నప్పుడు యీ కమ్యూనిస్టు పార్టీ దేశ ప్రజలకు ఎర్రజెండాగా పరిచయమయిందని, దేశానికి బ్రిటిష్ పాలకుల నుండి స్వాతంత్ర్యం, స్వేచ్ఛ కావాలని నినదించిందని, ఆ తదనంతర కాలంలో పార్టీ సమాజ మౌలిక మార్పులో కీలక అంశంగా వున్న భూమి సమస్యను కమ్యూనిస్టు పార్టీ తన అజెండాగా చేసుకుని, ప్రజలను భూమి కోసం పోరాటాలలోకి దింపిందని , అసంఖ్యాక విజయాలు సాధించిందని, వలస పాలన కాలంలోనే బొంబాయి, కాన్పూర్, మీరట్ లాంటి నగరాలలో వెలిసిన పారిశ్రామిక కేంద్రాలలో పనిచేస్తున్న కార్మికుల హక్కుల కోసం కమ్యూనిస్టులు తీవ్రంగా పోరాడారని అన్నారు. యాజమాన్యాల దోపిడీ విధానాలపై కార్మికులు వీధుల్లోకొచ్చారని, కమ్యూనిస్టు పార్టీ కార్మిక వర్గాన్ని కూడగట్టడంతో పాటు, కార్మిక సంఘాన్ని ఏర్పాటు చేసుకున్నదని, రైతులను సంఘటితపరిచిందని , విద్యార్థులను చైతన్యపరిచేందుకు విద్యార్థి సంఘాన్ని, కవులు కళాకారులను కూడదీసి సాహిత్య, సాంస్కృతిక సంఘాలను ఏర్పాటు చేసిందని, తెలంగాణ ప్రాంతంలో కమ్యూనిస్టు పార్టీ నిషేధానికి గురికావాల్సి వచ్చిందని అన్నారు. దేశం, ప్రపంచం మెచ్చదగిన భూ పోరాటాలు, కార్మికవర్గ , ఆదివాసి, రైతాంగ, మహిళా పోరాటాలను సమరశీలంగా కమ్యూనిస్టు పార్టీ నడిపిందని, దేశ ప్రజల ప్రయోజనాల కోసం, నెత్తుటి త్యాగాలతో పోరాడి గొప్ప కీర్తినీ, పేరు ప్రఖ్యాతులనూ సంపాదించుకున్నదని ఆ పోరాట త్యాగాల చరిత్రతో నేడు దేశంలో సాగుతున్న మతోన్మాద, ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలని తెలిపారు. ఈనెల 27న జరిగే సభకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ (యం-యల్) న్యూడెమోక్రసీ నాయకులు జైరాం, లక్మణ్, సాయినాథ్, పోశెట్టి, ప్రకాష్, శివ పటేల్, గంగాధర్, లక్ష్మణ్ పటేల్, మోహన్, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# అజామాబాద్ లో గ్రామసభ..

ఎల్లారెడ్డి. ఫిబ్రవరి 24 (జన సంఘర్షణ)



మండలంలోని అజమాబాద్ గ్రామంలో మంగళవారం గ్రామ సభ నిర్వహించారు.. గ్రామపంచాయతీ సర్పంచ్ మానస పండరి ఆధ్వర్యంలో గ్రామసభ జరిగింది . గ్రామంలో జరగాల్సిన పనులు, పెండింగ్లో ఉన్న పనులను గ్రామ సర్పంచ్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ పనులన్నీ అతి త్వరలో పూర్తి చేస్తానని గ్రామ సర్పంచ్ మానస పేర్కొన్నారు. ఈ గ్రామ సభలో గ్రామ పెద్దలు యువకులు గ్రామపంచాయతీ కార్యవర్గం పాల్గొన్నారు.

## తెలంగాణ విశ్వవిద్యాలయంలో తెలుగు అధ్యయన శాఖ బోర్డ్

- ఆఫ్ స్టడీస్ చైర్మన్ గా ప్రొఫెసర్ పి. కనకయ్య నియామకం.

బోధన్ : ఫిబ్రవరి 24 ( జన సంఘర్షణ )




తెలంగాణ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ టి యాదగిరి రావు ఆదేశాల మేరకు ప్రొఫెసర్ పి. కనకయ్యను తెలుగు అధ్యయన శాఖ బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ గా నియమిస్తూ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఉత్తర్వులు జారీ చేసారు. ఈరోజు ప్రొఫెసర్ పి. కనకయ్య వైస్ ఛాన్సలర్ చేతులు మీదుగా నియామకపత్రం అందు కున్నారు. ప్రొఫెసర్ పి. కనకయ్య గతంలో కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ గా, అకాడెమిక్ ఆడిట్ సెల్ డైరెక్టర్ , ప్రిన్సిపాల్ గా,డీన్ గా, అడ్మిషన్స్ డైరెక్టర్ గా , ఇంకా అనేక అడ్మినిస్ట్రేషన్ పదవులు విజయవంతంగా పూర్తి చేసినారు. ప్రస్తుతం సీనియర్ ప్రొఫెసర్ గా వివిధ సేవలను అందిస్తున్నారు. ఈ సందర్భంగా తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన వైస్ ఛాన్సల ర్ మరియు రిజిస్ట్రా ర్ లకు కృతజ్ఞతలు తెలియజేస్తూ అలాగే తనను అభినందించిన అధ్యాపక, అధ్యాపకేతర బృందాని కి ధన్యవాదాలు తెలియజేశారు.

## బోధన్ మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సబ్ కలెక్టర్ సన్మానం

బోధన్ : ఫిబ్రవరి 24జన సంఘర్షణ




బోధన్ మున్సిపల్ ఎన్నికలను సజావుగా, పారదర్శకంగా నిర్వహించినందుకు. బోధన్ సబ్ కలెక్టర్ మహాతో ను నిజామాబాద్ జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపారే శాలువాతో సన్మానించారు. ఎన్నికల ప్రక్రియను శాంతియుత వాతావరణంలో పూర్తి చేయడంలో కమిషనర్ చూపిన చురుకుదనం, సమన్వయంతో కూడిన వ్యవహార శైలి అభినందనీయమని కలెక్టర్ పేర్కొన్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొన్న సిబ్బంది క్రమశిక్షణ, ప్రజల సహకారం వల్లే ఎన్నికలు విజయవంతంగా ముగిశాయని తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికల నిర్వహణలో భాగమైన అధికారులను, సిబ్బందిని కూడా అభినందించిన కలెక్టర్, భవిష్యత్తులోనూ ఇదే విధమైన బాధ్యతాయుత సేవలను అందించాలని సూచించారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అమ్మ ఒడి కార్యక్రమం..

భిక్కనూరు: ఫిబ్రవరి 24 ( జనసంఘర్షణ)




బిక్కనూరు: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో వైద్యాధికారి దివ్య ఆధ్వర్యంలో అమ్మ ఒడి కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ గ్రామాల నుండి వచ్చిన గర్భిణులకు పలు రకాల రక్త పరీక్షలు, వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. అనంతరం వైద్యాధికారి దివ్య మాట్లాడుతూ.. పౌష్టికాహారం, గర్భిణీ స్త్రీలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు ల్యాబ్ టెక్నీషియన్ వనజశ్రీ, సిబ్బంది హేమలత, యశోద, మంజుల, శ్యామల, సూపర్వైజర్ రాజమణి, సువర్ణ పాల్గొన్నారు.

# నేటి నుంచి ఇంటర్ ఎగ్జామ్స్

- జిల్లాలో ఇంటర్ వార్షిక పరీక్షలకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.
- బుధవారం నుంచి ఫస్టియర్. గురువారం నుంచి సెకండియర్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి.
- ఇప్పటికే అధికారులు హాల్ టికెట్లు విడుదల చేశారు.
- పరీక్ష కేంద్రాల్లో వసతులపై సమీక్షించారు. విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నారు. మార్చి 18 వరకు పరీక్షలు జరగనున్నాయి.
- ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఎగ్జామ్స్ ఉంటాయి.
- ఐదు నిమిషాలు ఆలస్యమైనా పరీక్ష కేంద్రంలోకి విద్యార్థులను అనుమతిస్తారు.
- జిల్లాలో ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు
- ఉదయం 9 గంటల నుంచి పరీక్షలు
- ఐదు నిమిషాలు ఆలస్యమైనా అనుమతి నిరాకరణ

జన సంఘర్షణ డెస్క్: ఫిబ్రవరి 24

ఇం టర్మీడియట్ వార్షిక పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి రవికుమార్ తెలిపారు. జిల్లాలో మొత్తం 58 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. మూడు ఫ్లైయింగ్ స్క్వాడ్ టీమ్స్ అదే విధంగా, 8 మంది సిట్టింగ్ స్క్వాడ్స్ బృందాలను నియమించినట్లు తెలిపారు. అదేవిధంగా ప్రతి సెంటర్లో లో ఒక చీఫ్ సూపరింటెం డెంట్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ ఉంటారని పేర్కొన్నారు. జిల్లావ్యాప్తంగా అన్ని పరీక్ష కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించినట్లు తెలిపారు.



**అన్ని శాఖల సమన్వయంతో..** జిల్లా వ్యాప్తంగా రవాణా, విద్య, వైద్య, రెవెన్యూ, విద్యుత్, పోలీస్ శాఖల సమన్వయంతో పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు చేసినట్లు డీఐఈవో తెలిపారు. పరీక్ష సమయానికి ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడుపుతుందన్నారు. అలాగే పోలీసుల బందోబస్తు మధ్య ప్రశ్నాపత్రాలు. ఆన్సర్ షీట్లను తరలించనున్నట్లు తెలిపారు. ఆన్లైన్లో 36,963 మంది విద్యార్థులు పరీక్ష కేంద్రానికి విద్యార్థులు ఎలాంటి ప్రింట్ మెటీరియల్ కానీ, సెల్ ఫోన్, ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకు రావొద్దు. నిజామాబాద్ జిల్లావ్యాప్తంగా మొత్తం 36,963 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు. అందులో ప్రథమ సంవత్సరం జనరల్ విద్యార్థులు 16.336. ఒకేషనల్ 2,963 మంది ఉన్నారు. సెకండియర్ జనరల్ విద్యార్థులు 14,893, ఒకేషనల్, ఒకేషనల్ స్టూడెంట్స్ 2,771 మంది ఉన్నారు. విద్యార్థులు ఎలాంటి మానసిక ఒత్తిడికి లోను కాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసే విధంగా ఏర్పాట్లు చేసినట్లు డీఐఈవో రవికుమార్ తెలిపారు.. విద్యార్థులు హాల్ టికెట్ డౌన్లోడ్ చేసుకోవచ్చని. చెప్పారు. హాల్ టికెట్ పై ప్రిన్సిపాల్ సంతకం లేకున్నా... కేంద్రంలోకి అనుమతిస్తారని స్పష్టం చేశారు. కాలేజీ యాజమాన్యాలు విద్యార్థులను ఇబ్బంది పెడితే తమ దృష్టికి తేవాలన్నారు.

# పోతంగల్‌లో గాలి బీభత్సం.. నేలకొరిగిన మొక్కజొన్న

- అకస్మాత్తుగా వీచిన తీవ్రగాలులతో చేతికొచ్చే దశలో ఉన్న మొక్కజొన్న పంట నేలకొరిగింది.
- మరో 15 నుండి 20 రోజుల్లో చేతికొచ్చే దశలో ఉన్న పంట గాలి బీభత్సానికి తట్టుకోలేక నేలవాలింది.
- దీంతో రైతులు తీవ్ర నష్టాన్ని ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

పోతంగల్: పిబ్రవరి.24(జన సంఘర్షణ)

నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండలంలోని కోడిచర్లలో సోమవారం సాయంత్రం అకస్మాత్తుగా వీచిన తీవ్రగాలులతో చేతికొచ్చే దశలో ఉన్న మొక్కజొన్న పంట నేలకొరిగింది. మరో 15 నుండి 20 రోజుల్లో చేతికొచ్చే దశలో ఉన్న పంట గాలి బీభత్సానికి తట్టుకోలేక నేలవాలింది. దీంతో రైతులు తీవ్ర నష్టాన్ని ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. పంటకు విత్తనాలు, ఎరువులు, కూలీలు వంటి బారి పెట్టుబడి పెట్టిన రైతులు తీవ్ర గాలులకు పంట నష్టపోవడంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈసారి అధిక దిగుబడి వస్తుందన్న ఆశతో ఉన్న రైతులకు ఒక్కసారిగా గాలులు పంటలను దెబ్బతీశాయి. నష్టపోయిన తమకు ప్రభుత్వమే ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు. విషయం తెలుసుకున్న మండల వ్యవసాయ విస్తీర్ణ అధికారి సుప్రియ నేలకొరిగిన పంటలను పరిశీలించారు. అక్కడున్న రైతులతో వివరాలు తెలుసుకుని ప్రాథమిక అంచనగా సుమారు 25నుండి 30 ఎకరాల వరకు పంట నష్టం వాటిల్లినట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం, కొడిచెర్ల రైతులుబీర్ల వీరేశం, బిర్లా కేశవ్, పర్స సాయిలు, మారేపల్లి మానయ్య,, తదితరులు పాల్గొన్నారు.





## జీవో 25 ను సవరించాలని ఉపాధ్యాయులు నిరసన..


రాజంపేట : ఫిబ్రవరి 24 (జనసంఘర్షణ)



ప్రభుత్వం గ్రామీణ స్థాయిలో విద్యావ్యవస్థను బలోపేతం చేయాలంటే జీవో నెంబర్ 25ను సవరణ చేయాలని ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు డిమాండ్ చేశారు. మంగళవారం రాజంపేట మండలంలోని కొండాపూర్ కాంప్లెక్స్ పరిధిలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో జీవో నెంబర్ 25 కు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ జీవో 25 ప్రకారం ప్రాథమిక పాఠశాలలో తరగతుల తో సంబంధం లేకుండా కేవలం విద్యార్థుల సంఖ్య ఆధారంగానే ఉపాధ్యాయులను నియమిస్తున్నారని అంటే 30 మంది పిల్లలకు ఒక టీచర్ చొప్పున పెట్టడం సరికాదని అన్నారు. ప్రాథమిక పాఠశాలలో 60 మంది పిల్లలకు ఇద్దరు టీచర్లను 90 పిల్లలకు ముగ్గురు టీచర్లను కేటాయించడం వల్ల ఆధునిక కాలంలో గ్రామీణ పేద పిల్లలకు నాణ్యమైన విద్య అనేది అందని ద్రాక్షల మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాథమిక పాఠశాలలను బలోపేతం చేయకుండా ఉన్నత పాఠశాలలో 20 నుండి 220 వరకు విద్యార్థుల సంఖ్య ఉంటే పూర్తి పూర్తిస్థాయి సిబ్బందిని ఇస్తున్నారని ఉన్నత పాఠశాలకు ఒకరకంగా ప్రాథమిక పాఠశాలకు మరోరకంగా ప్రభుత్వం చూడడం సరికాదని మండిపడ్డారు. జీవో నెంబర్ 25 ను సవరించే వరకు తాము ఉద్యమం బలోపేతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. 25 ను సవరించి ప్రతి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సంఖ్యతో సంబంధం లేకుండా కనీసం ఇద్దరూ ఉపాధ్యాయులు ఉండేటట్లు చూడాలని కోరారు. అదే విధంగా విద్యార్థుల సంఖ్య 21 నుండి 40 వరకు ముగ్గురు ఉపాధ్యాయులు, 41 నుండి 60 వరకు ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడిని నియమించాలని విద్యార్థుల సంఖ్యతో సంబంధం లేకుండా, ప్రతి పాఠశాలకు ఒక ప్రాథమిక ప్రధానోపాధ్యాయుని నియమించాలన్నారు. ప్రతి ప్రాథమిక పాఠశాలకు ఒక వ్యాయామ ఉపాధ్యాయుడు ను నియమించాలని డిమాండ్ చేశారు.

## పోరం సర్పంచ్ అధ్యక్షులు ఉపాధ్యక్షుల ఎన్నిక సమావేశం

కోటగిరి:ఫిబ్రవరి.24(జన సంఘర్షణ)



నిజామాబాద్ జిల్లా కోటగిరి మండల కేంద్రం లో నూతనంగా పోరం సర్పంచ్ అధ్యక్షులుగా బర్ల మధుకర్ కోటగిరి సర్పంచ్ ని ఎన్నుకోవడం జరిగింది అయన మాట్లాడుతూ మండలం లోని సర్పంచ్ లకి ఎటువంటి ఇబ్బంది వచ్చిన వారికీ సహాయం చేయడానికి ముందుంటానని చెప్పారు అధ్యక్షులు గా ఎన్నుకున్నందుకు అందరికి ధన్యవాదములు తెలిపారు. ఉపాధ్యక్షులు గా కొర్ర రవి, కార్యదర్శి గా గౌస్,కోశాధికారిగా పుప్పాల గంగారాం,సలహాదారులుగా సీతా కుమారి, మీనాబాయి,పుష్పవతి ఈర్వంత్ పటేల్ ను ఎన్నుకున్నారు, ఈ కార్యక్రమంలో పెద్దలు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కోటగిరి,మండల అధ్యక్షుడు, షాహిద్,ఎంపీటీసీ కొట్టాం,మనోహర్, ఎంపీటీసీ సలీం, ఖాదర్, సూర్యకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలి..

**సీపి సాయి చైతన్య..**

రుద్రూర్: ఫిబ్రవరి.24( జన సంఘర్షణ




నిజామాబాద్ జిల్లా రుద్రూర్ మండల కేంద్రం జవహర్ నగర్ కాలనీ శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరు సహకరించాలని జిల్లా పోలీసు కమిషనర్ సాయి చైతన్య అన్నారు. రుద్రూర్ మండల కేంద్రంలోని జేఎన్సి కాలనీలో ఆదివారం రోజున ఓ మహిళా న్యాయవాది పై, ఓ వర్గం పై మరో వర్గానికి చెందిన వ్యక్తులు దాడికి పాల్పడ్డారని, ఇరు వర్గాల మధ్య ఘర్షణ తారాస్థాయికి చేరడంతో న్యాయవాది మహిళ, ఓ వర్గానికి చెందిన వ్యక్తులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటు చేసుకున్న సందర్భంగా సోమవారం రుద్రూర్ గ్రామంలో జిల్లా పోలీస్ కమిషనర్ సాయి చైతన్య పర్యటించారు. ఇరువర్గాల మధ్య జరిగిన ఘర్షణపై కాలనీవాసులకు వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ఇటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ పీకేటింగ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిపి సాయి చైతన్య మాట్లాడుతూ.. శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పేర్కొన్నారు. సీపి వెంట బోధన్ ఎసిపి శ్రీనివాస్, సీఐ కృష్ణ, ఎస్సై సాయన్న, పోలీసు సిబ్బంది ఉన్నారు.

## అత్యంత వైభవంగా ఎల్లమ్మ బోనాలు..

రాజంపేట్: ఫిబ్రవరి 24 (జనసంఘర్షణ)




మండలంలోని తలమడ్ల గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ 13వ వార్షికోత్సవ సందర్భంగా గౌడ సంఘం ఆధ్వర్యంలో రేణుకా ఎల్లమ్మ బోనాల వేడుకలు మంగళవారం అత్యంత వైభవంగా జరుపుకున్నారు. ఈ మేరకు ఆలయాన్ని పచ్చటి తోరణాలు, పుష్పాలతో శోభాయమానంగా అలంకరించారు. మంగళవారం ఉదయం అమ్మవారికి పురోహితునిచే ప్రత్యేక పూజలు, అభిషేకం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం అమ్మవారికి ఓడిబియ్యం సమర్పించుకున్నారు. సాయంత్రం మహిళలు పట్టు వస్త్రాలు ధరించి బోనం కుండలను అలంకరించి ర్యాలీగా అలయానికి చేరుకొని అమ్మవారికి బోనం, నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకుని అమ్మవారి ఆశీర్వాదాలు తీసుకున్నరు. ర్యాలీలో డప్పు వాయిద్యాలతో, బైండ్ల ల్లో ప్రదర్శన యువతీయువకుల నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో గౌడ కులస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన బి,ఆర్,ఎస్ కార్యకర్త

**- పరామర్శించిన మండల నాయకులు**

అశ్వారావుపేట: ఫిబ్రవరి 24( జన సంఘర్షణ )



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం లోని గంగారం గ్రామానికి చెందిన అల్లూరి నవీన్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో బండి మీద నుండి పడి గాయపడ్డాడని తెలుసుకొని మంగళవారం రోజున నవీన్ నివాసానికి వెళ్ళి పరామర్శించారు .ధైర్యం చెప్పి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న అశ్వారావుపేట మండల నాయకులుఈ కార్యక్రమంలో అశ్వారావుపేట మాజీ ఎంపీపీ జల్లిపల్లి.శ్రీరామమూర్తి,మండల నాయకురాలు కాసాని.నాగ శేష పద్మ, కాసాని. చంద్రమోహన్, జజ్జూరపు. శ్రీరామమూర్తి, వేదాంత పురం మాజీ సర్పంచ్ శివ శంకర ప్రసాద్,జీవన్ రావు,ఆరేపల్లి.గోవింద్,యువజన విభాగం అధ్యక్షుడు మోటూరి.మోహన్,గంగాధర్, తగరం.హరి, బన్ను ,ఉదయ్, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదిపై దాడి చేసిన గుండాలను అరెస్టు చేయాలి.

బోధన్ : ఫిబ్రవరి 24 జన సంఘర్షణ



బోధన్ బార్ అసోసియేషన్ లో ప్రాక్టీస్ చేస్తున్న మహిళా న్యాయవాది జి. కళ్యాణి పై ఆదివారం రుద్రూర్ లో గుండాల దాడి చేయడాన్ని న్యాయవాది పరిషత్ జిల్లా అధ్యక్షుడు మల్లెపూల జగన్మోహన్ గౌడ్ తీవ్రంగా ఖండించారు. జరిగిన దాడిపై న్యాయవాది రుద్రూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినప్పటికీ పోలీసులు నిర్లక్ష్యం వహించి, దుండగులను అరెస్ట్ చేయకుండా ఉదాసీన వైఖరి అవలంబించడం శోషణీయమని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో, నేడు బోధన్ బార్ అసోసియేషన్ ను సందర్శించి న్యాయవాది కళ్యాణిని కలిసి సంఘీభావం తెలిపారు.

జన సంఘర్షణ



## రావోజి తండాలో సీసీ రోడ్డు ప్రారంభించిన సర్పంచ్

ఖమ్మం సింగరేణి. ప్రతినిధి..( జన సంఘర్షణ)




ఈరోజు రావోజీ తండా గ్రామపంచాయతీ లో రావోజి తండ గ్రామంలో గౌరవ సర్పంచ్ భూక్య బాలు గారిచే, ాణఖీ నిధులతో మంజూరైన సిసి రోడ్డు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఏడో వార్డు మెంబర్ బుజ్జి పంచాయతీ కార్యదర్శి ఎ అనిల్ కుమార్, గ్రామస్తులు + భగవాన్, దీ లాలు వర్క్ చేసే ఎణజ ఎవఎఎవతీ ఎ ఞఖజఅ, జూ నాగేశ్వరరావు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొనడం జరిగింది. సింగరేణి మండలం. రావోజి తండాలో గ్రామ అభివృద్ధికి మరొక ముందడుగు పడింది. గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో కొత్తగా నిర్మించిన సీసీ రోడ్డు (సిమెంట్ కాంక్రీట్ రోడ్డు)ను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు, మహిళా సంఘాల ప్రతినిధులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు సర్పంచ్ రిబ్బన్ కట్ చేసి రోడ్డు ప్రారంభించగా, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ రోడ్డు నిర్మాణంతో వర్షాకాలంలో మట్టి, బురద సమస్యలు తగ్గి, రాకపోకలు సులభతరం అవుతాయని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు, రైతులు మరియు అత్యవసర సేవలకు ఇది ఎంతో ఉపయోగపడనుంది.

సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం ప్రభుత్వం అందిస్తున్న నిధులను సద్వినియోగం చేసుకుంటూ మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని హామీ ఇచ్చారు. గ్రామ ప్రజలు సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధి – గ్రామ ప్రజల భాగస్వామ్యం తోనే సాధ్యం!

## బోధన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒకరికి ఐదు రోజుల జైలు శిక్ష

బోధన్ : ఫిబ్రవరి 24 జన సంఘర్షణ

బోధన్ పట్టణంలోని పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం సేవించి ద్విచక్ర వాహనం నడిపిస్తున్న బోధన్ పట్టణంలోని గాంధీనగర్ కాలనీకి చెందిన షేక్ షబ్బీర్ కు బోధన్ పోలీసులు స్పెషల్ జ్యూడిషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ శేష తల్ప సాయి ముందు హాజరు. షేక్ షబ్బీర్ కు ఐదు రోజుల జైలు శిక్ష విధించారు. మద్యం త్రాగి వాహనాలు నడపరాదని ప్రమాదాలకు గురి కావొద్దని, తాగి వాహనాలు నడిపిన వారిపై కఠిన చర్యలు ఉంటాయి. బోధన్ ఎస్ హెచ్,ఓ వెంకటనారాయణ తెలిపారు.

## 19 వార్డ్ కేజీఎన్ సర్కిల్ లో ఐమాక్స్ లైట్లు ఏర్పాటు.


కుప్పం,ఫిబ్రవరి 24 జన సంఘర్షణ :



రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో కుప్పం మున్సిపాలిటీ పరిధిలో సుందరీకరణ పనులు కొనసాగుతోంది. కుప్పం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు పర్యవేక్షణలో ప్రధాన ప్రదేశాలలో ఐమాక్స్ లైట్లు అమరుస్తున్నారు. మంగళవారం సెంట్రల్ అట్రాక్టివ్ గా 19వ వార్డు కుప్పం ప్యాలెస్ కె.జె.ఎన్ సర్కిల్ దగ్గర ఐమాక్స్ లైట్ ఏర్పాటు చేసే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ దామోదర్ నాయుడు, కుప్పం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ మైనార్టీ అధ్యక్షుడు జాకీర్, చంద్రశేఖర్, రాధా, జమీర్ పాల్గొన్నారు.

## బంగారమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

కార్వేటినగరం జన సంఘర్షణ :



కార్వేటి నగరంలో వెలిసిన గ్రామ దేవత శ్రీ బంగారమ్మ ఆలయంలో మంగళవారం ఉదయం ఆలయంలో అమ్మవారికి పాలు పెరుగుతేనే హరిద్రవ చందనం కూడిన అభిషేక అర్చన నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద అమ్మవారికి మహిళలు పొంగళ్ళు పెట్టి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఆలయం వద్ద అమ్మవారికి రాహుకాలం పూజలు కుంకుమార్చనలు దీపారాధన నిర్వహించారు. భక్తుల అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కొప్పేటి ప్రసాద్ రాయల్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ పిళ్ళై, ఉపాధ్యక్షులు రంగనాథ మొదలియార్, కమిటీ సభ్యులు భక్తులు అమ్మవారిని అది సంఖ్యలో దర్శించుకున్నారు.

## వేతనాలు పెంచేంతవరకు పోరాడుతాం : అంగన్వాడీలు

కార్వేటినగరం: జన సంఘర్షణ :



కార్వేటి నగరం మండలం లోని ఐసిడిఎస్ కార్యాలయం వద్ద ప్రాజెక్టు పరిధిలోని వెదురుకుప్పం, మండలానికి చెందిన అంగన్వాడీ ఉద్యోగులు సిఐటియు యూనియన్ అధ్యక్షులు విజయ, ఆధ్వర్యంలో రెండవ రోజు నిరసన చేపట్టారు. పనికి తగిన వేతనం ఇవ్వాలి, గ్రాడ్యుటి అమలు చేయాలి, వేతనాలు పెంచేంతవరకు పోరాడుతాం, సిఐటియు జిందాబాద్, ఐసిడిఎస్ ను బలోపేతం చేయాలి అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు యూనియన్ జిల్లా కోశాధికారిని విజయ . ఈ కార్యక్రమంలో లక్ష్మీ నరసమ్మ సభ్యులు చెంచులక్ష్మి జిల్లా నీరజ విశాలాక్షి, ఉమా అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.సిఐటియు యూనియన్ జిల్లాకోశాధికారిణి విజయ, మండల కోశాధికారుని లక్ష్మీనరసమ్మ, సభ్యులు:- చెంచులక్ష్మి నీరజ, ఉమా విశాలాక్షి అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులను మోసం చేసిన రేవంత్ రెడ్డి సర్కార్

భద్రాద్రి కొత్తగూడెం.ఇల్లెందు ప్రతినిధి. (జన సంఘర్షణ)



ఈరోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు మండలం రొంపేడు గ్రామపంచాయతీ నందు టిఆర్ఎస్ పార్టీ గ్రామపంచాయతీ కమిటీ సమావేశం కావడం జరిగింది . ఈ యొక్క సమావేశంలో -టిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ అజ్మీర బావ సింగ్ నాయక్‌లి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నిట్టేట ముంచిందని రైతులను దగాసేసి మోసం చేసిందని దుయపడ్డారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు రైతు భరోసా సంక్రాంతి పండగకు ఏస్తానని తర్వాత మున్సిపల్ ఎన్నికలు అయిపోయిన తర్వాత వేస్తానని ఇప్పుడు ఫిబ్రవరి 29 30 తారీకులలో రైతుబంధు చేస్తానని అనడం విడ్డూరంగా ఉన్నది ఎందుకంటే ఫిబ్రవరి నెలలో 29 30 31 తారీకు ఉండనే ఉండవు మతిభ్రమించి నోటికి వచ్చినట్లు మాట్లాడడం చూస్తే రైతులను మోసం చేయాలని ఉద్దేశం తప్ప మరొకటి లేదు కల్లబొల్లి కబుర్లు చెబుతూ రైతులను దగా చేస్తున్నారు యూరియా కట్టలు విషయాలకు వస్తే యూరియా కట్టలు దొరకగా ఆదివాసి గిరిజన రైతులు నానా తంతాలు పన్నారు అదేవిధంగా యూరియా కట్టల విషయంలో వ్యాప్ తీసుకొచ్చి రైతులను నాన్న గోసలకు గురి చేస్తున్నారు దీన్ని బట్టి చూస్తే రేవంత్ రెడ్డి సర్కార్ రైతుల వ్యతిరేకని స్పష్టంగా అర్థమవుతుంది యొక్క కార్యక్రమంలో అజ్మీర రాంబాబు బాదావత్ హరిలాల్ వార్డు మెంబర్లు భానోత్ జోగ్య అజ్మీర పద్మ గూగుల్ సోమన్న మూడు బీమా భూక్యా రాంజీ ధర్మసూత్ లక్ష్మి మూడు బదిలీ అజ్మీర భీముడు రమేష్ భగవత్ తదితరులు పాల్గొన్నారు

## మంజీర నుండి ఇసుక అనుమతి ఇవ్వాలని ట్రాక్టర్ యజమానుల ఆందోళన

- **మజీరా శివారు నుండి ఇసుక అనుమతి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలోని ట్రాక్టర్ యజమానులు సోమవారం రోడ్డుపై బైటాయించి ధర్నా నిర్వహించారు.**

పోతంగల్:ఫిబ్రవరి.24(జనసంఘర్షణ)



నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండలం మజీరా శివారు నుండి ఇసుక అనుమతి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలోని ట్రాక్టర్ యజమానులు సోమవారం రోడ్డుపై బైటాయించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇసుక వాహనం యాప్‌లో పోతంగల్ ఇసుక పాయింట్ చూపించడం లేదని, దీంతో ఇసుక రవాణా చేయలేక ఆర్థికంగా సతమతమవుతున్నమని ఆవేదన వ్యక్తంమంజీర నుండి అనుమతి పొంది ఇసుక రవాణా చేసి జీవనోపాధి పొందవచ్చని ఫైనాన్స్‌లో ట్రాక్టర్లు తీసుకొని ఇతర మండలాలకు ఇసుక సరఫరా చేసి లబ్ధి పొందేవారమని, రెండు నెలలుగా ఇసుక రవాణా కు అనుమతి ఇవ్వకపోవడంతో వాయిదాలు కట్టలేక కుటుంబాలు పోషించలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే మన ఇసుక వాహనం యాప్ ఆన్‌లైన్‌లో పోతంగల్ ఇసుక పాయింట్ ఉండేలా చర్యలు తీసుకొని తమ కుటుంబాలకు ఆదుకోవాలని కోరారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ గంగాధర్ కు వినతి పత్రం అందజేశారు... ఈ కార్యక్రమంలో టక్టర్ యజమానులు. సుదర్శన్, గంగాధర్, పెద్ద కాపు గంగాధర్, యాదవ్, నరేందర్, బందారి రాజు, మమ్మద్, అనిల్, వీరు, కొట్టాల గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మాపూర్ శ్రీ లక్ష్మీ గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు...





బీర్కూరు: ఫిబ్రవరి 24 (జనసంఘర్షణ)

బీర్కూరు మండలం తిమ్మాపూర్ శివారులోని "తెలంగాణ తిరు పతి దేవస్థానం" శ్రీ లక్ష్మీ గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా రెండవ రోజు కార్యక్రమంలో శ్రీ శ్రీ శ్రీ దేవనాథ రామానుజ జీయర్ స్వామి వారి ఆధ్వర్యంలో జరిగిన యజ్ఞంలో సతీసమేతంగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి – పుష్ప దంపతులు. పోచారం గారితో కలిసి యజ్ఞంలో పాల్గొన్న పోచారం కుటుంబ సభ్యులు శ్రీ పోచారం శంభురెడ్డి- ప్రేమల గారు, శ్రీ పోచారం సురేందర్ రెడ్డి. శ్రీ శ్రీ శ్రీ దేవనాథ రామానుజ జీయర్ స్వామి వారిచే భక్తులకు తీర్థ గోష్టి... ధ్వజారోహణం, బలిహారణం, పూర్ణాహుతి అనంతరం మాడవీధుల్లో పెద్ద శేష వాహనంపై స్వామి వారిని ఊరేగించారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, భక్తులు, నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, నాయకులు ఈ బ్రహ్మోత్సవాలలో పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికి వెళ్లాలి – ప్రతి సమస్యను పరిష్కరించాలి

**కుప్పం నియోజకవర్గంలో ఓటర్స్ ను ఒక్కవైపుకు తీసుకురావాలి.**

**- టెలికాన్ఫరెన్స్ లో ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్.**

కుప్పం, ఫిబ్రవరి 24 జన సంఘర్షణ :



కుప్పం నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి నేతలు, టిడిపి కుటుంబ సాధికార సభ్యులు వెళ్లి వారి సమస్యలను తెలుసుకొని ప్రతి సమస్యను పరిష్కరించాలని కడా పొలిటికల్ చైర్మన్, ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ విజ్ఞప్తి చేశారు. సోమవారం టిడిపి నేతలు, టిడిపి కుటుంబ సాధికార సభ్యులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రతి పథకాన్ని ప్రజల్లోకి వివరించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. కుప్పం నియోజకవర్గం లోని నిరుద్యోగ యువతకు ఉద్యోగాలే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కుప్పంకు పరిశ్రమలు తీసుకురావడం జరిగిందని, పరిశ్రమల వల్ల కలిగే ప్రయోజనాలను ప్రతి ఇంటికి వెళ్లి వివరించాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. కుప్పం నియోజకవర్గం లో గేమ్ చేజర్ హంద్రీ-నీవా అని అలాంటి హంద్రీ-నీవా ద్వారా కృష్ణమ్మ జలాలు కుప్పం రావడంతో రైతులకు కలిగిన లాభాలను వివరించి వారి వద్ద నుంచి వచ్చే అభిప్రాయాలను తీసుకోవాలన్నారు. కుప్పం నియోజకవర్గం లో ప్రజలు ఓటు వేస్తారో లేదో ప్రతి ఇంటికి వెళ్లి ప్రతి ఒక్కరి సమస్యలు తెలుసుకొని వారి సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత కూటమి ప్రభుత్వంపై ఉందన్నారు. 2024 ఎన్నికల్లో 72,000 ఓటర్లు చంద్రబాబు గారికి వ్యతిరేకంగా పడ్డాయని 2029 ఎన్నికల్లో 52,000 ఓటర్లు చంద్రబాబు గారికి సానుకూలంగా మలుచుకునే విధంగా మనం పని చేయాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుప్పం నియోజకవర్గానికి ఇప్పటికే 10 రెట్లు అభివృద్ధి చేస్తున్నారని వాటిని ప్రజల్లోకి తీసుకువెళ్లాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. టిడిపి కుటుంబ సాధికార సభ్యులకు గుర్తింపు ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేవా, ఎందుకు అందడం లేదా వాటిని క్షుణ్ణంగా పరిశీలించి ప్రభుత్వ పథకాలు అందే విధంగా చేయాలన్నారు. టెలికాన్ఫరెన్స్ లో టిడిపి నేతలు, టిడిపి సాధికార సమితి సభ్యులు, టిడిపి కార్యకర్తలు ఉన్నారు.

# శ్రీవాణి నిధులతో శివాలయం కు 20 లక్షలు మంజూరు

శ్రీకాళహస్తి ఫిబ్రవరి 24 (జన సంఘర్షణ):

తిరుపతి జిల్లా ఇన్చార్జి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకట్ నారాయణ శ్రీకాళహస్తి చుక్కల నిడిగల్లు గ్రామంలో చుక్కల నిడిగల్లు ఎస్టి కాలనీ శివాలయం కు 20 లక్షలు శ్రీవాణి ట్రస్టు నిధులతో మంజూరయ్యాయి ని తెలిపారు. ఈ కార్యక్రమం ఈనెల 26వ తేదీన ఉదయం 8 గంటల నుంచి 9 గంటల మధ్యలో శంకుస్థాపన కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఆలయ కమిటీ సభ్యులు వెల్లడించారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆయన అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు కమిటీ సభ్యులు తెలిపారు. ఆయన సహకారంతో నిధులు మంజూరయ్యాయని కమిటీ సభ్యులు వెల్లడించారు. చుక్కల నిడిగల్లు ఎస్టి కాలనీలో బోడి దేవాలయం చుక్కలు నిడిగల్లు చెరువు వద్ద వెలిసిన స్వర్ణముఖి నది విశ్వరుడు లింగం 500 సంవత్సరాల పైబడి ఉన్న ఆలయంలో ఇటీవల 30 సంవత్సరాల ముందు నిధులు కోసం ఎవరో దొంగలు స్వామివారిని పక్కకు వాల్సి బంగారు ఉంటాయని అప్పటినుంచి శివుడికి నీడ లేకపోవడం వల్ల కమిటీ సభ్యులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడంతో ఎమ్మెల్యే ఆయన సహాయంతో నిధులు మంజూరు చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఈవో కలిసి మా శివాలయం పరిస్థితి విన్నవించడం జరిగిందిదేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ వారం దరూ సహకారంతో ఈ ఆలయ పునర్నిర్మాణం ప్రారంభిస్తున్నాం తిరుపతి జిల్లా కలెక్టరేట్ ఏసి రామకృష్ణ ఏ ఈ



చుక్కల నిడిగల్లు భక్తులు ప్రజలు శ్రీకాళహస్తి దేవస్థానం అయ్యవారు శివప్రసాద్ శర్మ బాలాలయం చేసి శివయ్యను ఏర్పాట్లు చేసాము అక్కడి నుంచి శివుడిని తొలగించి గుడి నిర్మాణం పూర్తయిన తర్వాత మళ్లీ శివయ్య అక్కడే ప్రతిష్టిస్తాం అని తెలిపారు.

# రైల్వే ప్రాజెక్టులు, భూసేకరణ, జాతీయ రహదారులు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ డా.,ఎస్. వెంకటేశ్వర్**

తిరుపతి, ఫిబ్రవరి 24 (జన సంఘర్షణ) :

రైల్వే ప్రాజెక్ట్ పనులు,శ్రీ సిటీ ఫేస్ -2, ఎల్ జి ఫేస్-1,2, స్పేస్ సిటీ ఫేస్ 1, 2,3,4, నాయుడుపేట ఫేస్ 2, వానెల్లూరు, పాగలి, జాతీయ రహదారులు, వైజాగ్ చెన్నై కారిడార్పైపు లైన్ పనులు,ఏ డీబి రోడ్డులు, దుగ్గరాజపట్నం పనులు, రైల్వే ప్రాజెక్ట్ పనులు, ఏపీఐఐసీ సంబంధించి శ్రీ సిటీలోని ఎల్జి కంపెనీకి సంబంధించి పలు భూ సంబంధిత పెండింగ్ నిర్మాణ పనులపై సమీక్షా పలు భూ సంబంధిత పెండింగ్ నిర్మాణ పనులను ప్రణాళిక బద్ధంగా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ ఆర్. గోవింద రావు తో కలసి జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని మిని సమావేశ మందిరంలో రైల్వే ప్రాజెక్ట్ పనులు,జాతీయ రహదారులు, వైజాగ్ చెన్నై కారిడార్ పైప్ లైన్ పనులు, ఏపీఐఐసీ సంబంధించి దుగ్గరాజపట్నం పనులు, శ్రీ సిటీ ఫేస్ -2, ఎల్ జి ఫేస్-2,స్పేస్ సిటీ ఫేస్ 1, 2,3,4, నాయుడుపేట ఫేస్ 2, వానెల్లూరు, పాగలి, అంశాలు సంబంధించిన పలు భూ సంబంధిత పెండింగ్ అంశాలు, ఏ డీబి రోడ్డులపై నిర్మాణ పురోగతి పనులపై జిల్లా కలెక్టర్ వర్చువల్ విధానంలో తిరుపతి, నెల్లూరు,చెన్నై నేషనల్ హైవే పి డి లు, రైల్వే ప్రాజెక్టు అధికారి జె ఈ ప్రభాకర్, సదరన్ రైల్వే ఈ ఈ శేఖర్, ఈ ఈ ఇరిగేషన్ సంబంధిత మండలాల తహసీల్దార్లు, కాంట్రాక్టర్లు,తదితర సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... శ్రీ సిటీ ఫేజ్ -2, ఏ పి ఐ ఐ సి లోని ఎల్ జి ఫేజ్ -1,2, కొల్లాడం, ఇరుగుళం,పెద్దేటిపాకం,రాళ్లకుప్పం, శ్రీ సిటీ ఫేజ్ -1, 2,3,4, నాయుడుపేట ఫేస్ 2, వానెల్లూరు, పాగలి ప్రాజెక్టు లకు సంబందించిన పెండింగ్ భూసేకరణ పనులను త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు. ప్రాజెక్టు లకు సంబందించిన పెండింగ్ కోర్టు కేసులను కూడా త్వరగా పరిస్కారం అయ్యేలా చూడాలన్నారు. వెబ్ ల్యాండ్ పై వున్న సమస్యలను సత్వరమే పరిస్కారం చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. తిరుపతి జిల్లాలో జాతీయ రహదారుల అభివృద్ధి కొరకు చేపడుతున్న జాతీయ రహదారుల నిర్మాణ పనులు, వైజాగ్ చెన్నై కారిడార్ పైపు లైను పనులు, రైల్వే ప్రాజెక్ట్స్ పనులు పురోగతిలో ఉన్న పనులపై నడికుడి - శ్రీకాళహస్తి, ఏర్పేడు - పూడి, గుమ్మడి పూండి-గూడూరు, గూడూరు-రేణిగుంట, తిరుపతి - కాట్పడి సంబంధించిన రైల్వే ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలన్నారు. ఆరు లైన్ల రహదారులు నిర్మాణం, నాయుడుపేట-రేణిగుంట, , రేణిగుంట-కడప రేణిగుంట నుండి చెన్నై రహదారుల పనులు పూర్తి చేయాలని భూ సేకరణకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. ప్యాకేజీ 2,3,4 జాతీయ రహదారి పనులు సాగరమాల కింద చేపట్టిన వాటిని పెండింగ్ లేకుండా రెవెన్యూ డివిజనల్ అధికారులు నేషనల్ హైవే అధికారులతో సమన్వయంతో చేసుకొని నాణ్యత తో పనులు పూర్తి కావాలని అన్నారు. ఎయిర్పోర్ట్, ఇస్సేర్, కరకంబాడి, ఎమ్ ఐ జి లే అవుట్ తిమ్మాజి కండ్రిగ,



పెండింగ్ భూ సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని ఆర్డీఓలను ఆదేశించారు. అలాగే ఆర్ అండ్ బి , పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, ఇరిగేషన్ ఫారెస్ట్, జల వనరుల శాఖ అధికారులు అందరూ కలసి సమన్వయంతో పెండింగ్ పనులను నిర్దేశించిన గడువు లోపల పూర్తి చేయాలన్నారు. ఏపీఐఐసీ ప్యాకేజీ 5, ఎడిబి రోడ్ల పనులు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో తిరుపతి, శ్రీకాళహస్తి, సూళ్లూరుపేట ఆర్డీఓలు రామ్మోహన్, భానుప్రకాష్ రెడ్డి, కిరణ్మయి, ల్యాండ్ అండ్ సర్వే రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ అరుణ్ కుమార్, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ విజయ్ భరత్ రెడ్డి, శ్రీ సిటీ మేనేజర్ భగవాన్,సంబంధిత తహసీల్దార్లు, డెప్యూటీ తహసీల్దార్లు , సెక్షన్ ఆధికారులు భాస్కర్, శివప్రసాద్, శిరీష భూసేకరణ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పాలగుంట గ్రామంలో కరెంటోళ్ళ జనబాట



సత్యవేడు మండలం పాలగుంట గ్రామంలో స్థానిక విద్యుత్ శాఖ అధికారులు కరెంటోళ్ళ జనబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. కరెంట్టోల్ల జనబాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం సత్యవేడు విద్యుత్ శాఖ ఏఈ వాసుదేవయ్య ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ లైన్ ఇన్స్పెక్టర్లు చంద్రబాబు, స్వామిదాసు, లైన్మాన్ బాబు, శేఖర్ తదితరులు బృందం పాలగుంట గ్రామంలో పర్యటించి విద్యుత్ సమస్యలను ఆరా తీశారు. ఈ నేపథ్యంలో విద్యుత్ స్తంభాల వద్ద ఏపుగా పెరిగిన చెట్లను తొలగించారు. అలాగే పలు చోట్ల విద్యుత్ తీగల లూసును సరి చేశారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ ఏఈ వాసుదేవయ్య మాట్లాడుతూ విద్యుత్ శాఖ సిఎండి ఆదేశాల మేరకు వారంలో ప్రతి మంగళవారం, శుక్రవారం కరెంటోళ్ళ జనబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తుం న్నామన్నారు. ఇందులో విద్యుత్తు సంబంధించిన లోవోల్టేజ్, ట్రాన్స్ఫార్మర్ల సమస్యలు, కిందికి వేలాడుతున్న విద్యుత్ తీగలు వంటి పలు సమస్యలను గుర్తించి సరి చేస్తున్నట్టు ఆయన వివరించారు. జనబాట కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలోని విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# ఆదర్శ పాఠశాలలో ఆరో తరగతి ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

బైరెడ్డిపల్లి ఫిబ్రవరి24 (జన సంఘర్షణ) :




బైరెడ్డిపల్లి మండలంలోని కమ్మనపల్లి ఆదర్శ పాఠశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి గాను ఆరో తరగతి ప్రవేశాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ టి.ఎస్. అనిత ఒక ప్రకటనలోపేర్కొన్నారు. ఐదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు ప్రవేశ పరీక్షకు అర్హులని ఆమె వెల్లడించారు. అర్హత ప్రమాణాల విషయానికి వస్తే, ఓసీ, బీసీ విద్యార్థులు 01-09-2014 నుండి 31-08-2016 మధ్య జన్మించి ఉండాలి. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు 01-09-2012 నుండి 31-08-2016 మధ్య జన్మించి ఉండాలని తెలిపారు. నేటి నుండి మార్చి 31వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించబడతాయన్నారు. పరీక్ష రుసుముగా ఎస్సీ, ఎస్టీ. విద్యార్థులు రూ.125, ఓసీ, బీసీ. విద్యార్థులు రూ.200 చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. ప్రవేశ పరీక్షలో ఓసీ, బీసీ విద్యార్థులు కనీసం 35 మార్కులు, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు కనీసం 30 మార్కులు సాధించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. విద్యార్థుల రిజర్వేషన్ నిబంధనల ప్రకారం సీట్లు కేటాయించబడతాయని పేర్కొన్నారు. మరిన్ని వివరాల కోసం ఆసక్తి గల విద్యార్థులు, తల్లిదండ్రులు కమ్మనపల్లి ఆదర్శ పాఠశాలను సంప్రదించాలని ప్రిన్సిపాల్ సూచించారు.

## సిడిపిఓ శాంతి దుర్గని అభినందిస్తున్న... దేవస్థానం చైర్మన్, ఈఓ,

తొట్టంబేడు ఫిబ్రవరి 24 (జన సంఘర్షణ):




మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలలో స్వామి అమ్మ వారు కళ్యాణోత్సవం నాడు జరిగే వివాహాలలో ఎక్కడ కూడా బాల్యవివాహాలు జరగకుండా అరికట్టడంలో సఫలీకృతమైన శ్రీకాళహస్తిసిడిపిఓ బి.శాంతిదుర్గ ను శ్రీకాళహస్తి మహాశివరాత్రి సంబరాలలో నిర్వహించిన సన్మానసభ కార్యక్రమంలోశ్రీకాళహస్తి దేవస్థానం ఈవో బాపిరెడ్డి శ్రీకాళహస్తి దేవస్థానం పాలకమండలి చైర్మన్ కొట్టేసాయి ఆమెను అభినందిస్తూ ఆమెకు శాలువాను కప్పి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా సిడిపిఓ బి.శాంతిదుర్గా మాట్లాడుతూ. మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలలో స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవం నాడు ఎక్కడ బాల్య వివాహాలు జరగకుండా వారం రోజులు ముందు నుంచే అన్ని శాఖల అధికారులతో కలిసి సమిష్టికృషితో బాల్వివాహాలను అరికట్టామని . బాల్య వివాహాలు అరికట్టడంలో తమ శాఖతో కలిసి పనిచేసిన అన్ని శాఖల అధికారులకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## మదర్ థెరిసా ఇంజనీరింగ్ కళాశాలలో ఏఐసిటిఈ - ఐడియా ల్యాబ్ ప్రారంభం

పలమనేరు, ఫిబ్రవరి 24 (జన సంఘర్షణ):



స్థానిక మదర్ థెరిసా ఇంజనీరింగ్ కళాశాల సరికొత్త సాంకేతిక విప్లవానికి వేదికైంది. విద్యార్థుల్లోని సృజనాత్మకతకు పదును పెట్టేందుకు రూ. 90 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన ఏఐసిటిఈ - ఐడియా ల్యాబ్ ఈ ప్రాంత విద్యార్థులకు ఒక గొప్ప వరమని కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ ఎం. రవీంద్రబాబు అన్నారు. ఈ నెల 20వ తేదీన ఈ ల్యాబ్ను కళాశాల చైర్మన్ సునీల్, డిఆర్డిఓ చెన్నై శాస్త్రవేత్త డాక్టర్ వెంకటరమణతో కలిసి ఆయన ఘనంగా ప్రారంభించారు. ఏఐసిటిఈ నిధులు, కళాశాల యాజమాన్యం సహకారంతో అత్యాధునిక పరికరాలతో ఈ ల్యాబ్ను తీర్చిదిద్దారు. కేవలం చదువుకే పరిమితం కాకుండా, కొత్త విషయాలు కనుగొనడం , వినూత్న ఆలోచనలను ప్రాజెక్టులుగా మార్చడం ఈ ల్యాబ్ లక్ష్యం. ఈ ఐడియా ల్యాబ్ సదుపాయం మదర్ థెరిసా కళాశాల విద్యార్థులతో పాటు, పలమనేరు చుట్టుపక్కల ప్రాంతాల విద్యార్థులు మరియు అధ్యాపకులకు కూడా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని కళాశాల కరెస్పాండంట్ రవీంద్ర బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ లక్ష్మీకాంత్ రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ రాజేందర్ రెడ్డి, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## డప్పు కళాకారులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలి.

పలమనేరు ఫిబ్రవరి 24 (జన సంఘర్షణ):



రాష్ట్రంలో ఉన్న డప్పు కళాకారులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని ఆల్ ఇండియా బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి డి.వి. మునిరత్నం పేర్కొన్నారు. అందులో భాగంగా మంగళవారం పలమనేర్ పట్టణంలో ఏఐ బీఎస్పీ కార్యాలయం నందు గుర్రం సుబ్రహ్మణ్యం అధ్యక్షతన డప్పు కళాకారుల సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు డి.వి. మునిరత్నం, మ మణి మాట్లాడుతూ పూర్వికులు నుండి డప్పు కొట్టడం వృత్తిగా నమ్ముకుని దుర్భర జీవితాన్ని అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఉన్న వృత్తిదారుల్లో డప్పు కళాకారులు కూడా ఉన్నారనే విషయం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు తెలియకపోవడం బాధాకరమన్నారు. శుభ, అశుభకార్యాలకు పట్టణ ,గ్రామీణ ప్రాంతాల్లో ముందున్న వ్యక్తులు డప్పు కళాకారులేనని గుర్తు చేశారు. డప్పులు కొట్టే సందర్భంలో కార్యనిర్వాహకులు ఇచ్చే అరా కొర సొమ్ముతో జీవనం సాగించడం కష్టతరంగా మారిందని తెలిపారు. ప్రభుత్వ స్పందించి డప్పు కళాకారులకు గుర్తింపు కార్డులు, ప్రత్యేకమైన సంక్షేమం బోర్డు, ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో ప్రత్యేకమైన ప్రాధాన్యత, నిరుపేద కుటుంబానికి రెండు ఎకరాలు భూమి, ప్రమాద బీమా, ఆరోగ్య భీమా రుసుము ప్రభుత్వం చెల్లించాలని, కళాకారునికి డప్పు, గజ్జె , పెన్షన్ 6000 ఇవ్వాలని కోరారు. అనంతరం నూతన కమిటీ ఎన్నిక. గౌరవ అధ్యక్షులు ,గుర్రం సుబ్రహ్మణ్యం, అధ్యక్షులు . టి.మునిరత్నం, కార్యదర్శి సోమశేఖర్, కోశాధికారి ఆంజప్ప, ఉపాధ్యక్షులు కృష్ణప్ప, సహాయ కార్యదర్శి నారాయణప్ప, లతోపాటు గురు స్వామి , రమణప్ప, రామ్మూర్తి, శ్రీనివాసులను కమిటీ మెంబర్ గా ఎన్నిక చేశారు.

జన సంఘర్షణ

బుధవారం
25 ఫిబ్రవరి 2026

# ఆర్థిక అభివృద్ధికి మహిళా సంఘాల సహకారం

**- ఏపీఎం ధనుంజయ రెడ్డి**

నారాయణవనం ఫిబ్రవరి 24(జన సంఘర్షణ):

ప్రతి ఒక్క డ్వాక్రా సంఘ సభ్యురాలు స్వయం ఉపాధి పొంది అభివృద్ధి చెందేందుకు సెర్ప్ అమలు చేసే అన్ని రకాల ఆర్థిక సహాయాన్ని అందుకొని అభివృద్ధి చెందాలని సెర్ప్ సహాయ ప్రాజెక్టు మేనేజర్ టి.ధనంజయ రెడ్డి అన్నారు.మంగళవారం నారాయణవనం మహిళా సమాఖ్య కార్యాలయం లో మండల సమైక్య సమావేశం ఎమ్ ఎస్ అధ్యక్షురాలు పి. రామ తులసి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవనోపాదులు మెరుగు పరుచుకొని స్వయం ఉపాధి పొందుటకు సంఘం గ్రామ సంఘం నందు ఆర్థిక ప్రణాళికలను అమలు చేయాలని తెలిపారు. ఎం సి ఎల్ ఎఫ్ సాధనకు జరిగిన గ్రామ స్థాయిలో జరిగిన కార్యక్రమాలలో అందరూ చైతన్యం పొందడం జరిగిందన్నారు.జీవనోపాదులో ఇన్కమ్ ప్రొఫైల్ సర్వే చేపట్టడం ద్వారా వారి యొక్క ఆర్థిక స్థితిని తెలుసుకోవడం జరుగుతుందని తెలిపారు.అందుకు తగ్గట్టుగా ప్రస్తుతం చేస్తున్న జీవనోపాదులు అభివృద్ధి చేసుకునేందుకు బ్యాంకుల ద్వారా తక్కువ వడ్డీకి రుణాలు అందజేసే విధంగా ప్రణాళికలు అమలు చేస్తామని తెలిపారు.ప్రభుత్వపథకాలను వి ఓ అధ్యక్షులు సమావేశాలలో తెలిపి వాటిని సద్వినియోగం చేసుకొని




ప్రగతి బాటలో నడవాలని సూచించారు. ఆదాయాన్ని పొందేందుకు ప్రతి మహిళ వారి యొక్క ప్రణాళికను అమలు చేయాలని కోరారు.జండర్ కార్యక్రమాల ద్వారా మహిళ సమానత్వం పొందేదుకు అన్ని రశీగాలలో అవకాశాలు అందుకోవాలని సూచించారు. మండల సమైక్య అధ్యక్షురాలు పి. రామ తులసి మాట్లాడుతూ ఎమ్ ఎస్ నందు కమిటీలు ఏర్పాటు చేసుకుని నాయకత్వాన్ని అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. బిఎమ్ సియూకు పాలు పెంచుకొని ఆదాయాన్ని పెంచుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమశీలో ఏపిఎంలు పి.సుదర్శన రాజు టి. ధనంజయ రెడ్డి ,శ్రీజ ఏసీఈఓ జ్యోతిశ్వర్ రెడ్డి, సూపర్ వైజర్ శరత్ కుమార్,సి సి లు నాగేంద్రరావు, రాజేశ్వరి, అరుణ్ కుమార్, ఎమ్మెస్ కార్యదర్శి శాంతి కోశాధికారి జ్యోతి, అకౌంటెంట్ మల్లిక పాల్గొన్నారు.

# అధికార పార్టీ నాయకులకు వైకాపా నేతలు మాస్ వార్నింగ్

**-మా ప్రభుత్వం వస్తే మీకు గుణ పాఠం.**

**- ప్రెస్ మీట్ లో నేతలు మండిపాటు**

మనుబోలు.ఫిబ్రవరి 24 (జన సంఘర్షణ):

మాజీ మంత్రి నెల్లూరు జిల్లా వైకాపాఅధ్యక్షులు కాకాని గోవర్ధన్ రెడ్డి పై బురద జల్లే మాటలు మాట్లాడితే ఊరుకునే ప్రసక్తే లేదని మనుబోలు మండల వైకాపా కన్వీనర్ బొమ్మిరెడ్డి హరగోపాల్ రెడ్డి వార్నింగ్ ఇచ్చారు. స్థానిక పడమటి వీధి మాజీ జెడ్పిటిసి దాసరి భాస్కర్ గౌడ్ నివాసం ముందు ఏర్పాటుచేసిన ప్రెస్ మీట్ లో ఆయన మంగళవారం ఉదయం పార్టీ నాయకులతో కలిసి మాట్లాడారు. మా నాయకుడు ఇంటికి వెళ్లి ముట్టడి చేస్తామని తెలుగు యువత నాయకుడు సవాల్ విసిరాడని రండి చూసుకుందాం అంటూ మీ సంగతో మా సంగతో తేల్చుకుందామని హరగోపాల్ రెడ్డి ప్రతి సవాలు విసిరాడు. ముఖ్యమంత్రి స్థాయి నుండి కార్యకర్త స్థాయి వరకు దిగజారి టిడిపి అధికార నాయకులు మాట్లాడుతున్నారని ఇది మంచి పద్ధతి కాదని హితవు చెప్పారు. మనుబోలు 10 లక్షల రూపాయలు వర్క్ చేస్తే బిల్లు రాలేదని టిడిపి నాయకుడు చెప్పాడని మేము ఐదు సంవత్సరాలు వర్క్ చేస్తే కోర్టుకు వెళ్లి తెచ్చుకున్నామని 40 లక్షల పనులు చేయకుండా బిల్ చేసుకున్నామని ఆరోపణలను హరగోపాల్ రెడ్డి ఖండించారు. ఎఫ్టిఆర్.ఎన్ఆర్. జి. సి. జిల్లా పరిషత్తు మండల పరిషత్తు పనులు ఎవరు తిన్నారు అలా చేస్తే మా నాయకుడు ఒప్పుకోరని మాట్లాడేటప్పుడు నోరు అదుపులో పెట్టుకోవాలని హరపాల్ రెడ్డి వార్నింగ్ ఇచ్చారు. మనుబోలుఉప సర్పంచ్ వైకాపా యువ నేత కడివేటి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ అరిగిపోయిన గ్రామపౌండ్ రికార్డు లాగామా నాయకుడు గోవర్ధన్ రెడ్డిగురించి మాట్లాడడం కాకుండా మీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తి కావస్తున్నా ఏం చేశారో చెప్పాలని సవాలు విసిరారు ఒక కొత్త పెన్షన్ గాని ఒక ఇల్లు గాని ఒక స్థలం గాని ఇచ్చారా అని చంద్రా ప్రశ్నించారు. మా ఐదేళ్ల ప్రభుత్వంలో ఏ ఊరిలోకి వెళ్లిన ఏ వీధిలోకి వెళ్ళినా కనిపించే సిమెంట్ రోడ్లు జగనన్న ఇల్లు అభివృద్ధి చిహ్నాలు అని చెప్పారు మీరు ప్రజల్లోకి మీరు వెళ్లే ధైర్యం ఉందా మీరు చేసిన అభివృద్ధి పనులు చెప్పుకోగలరా చూపించగలరా అని చంద్రా నిలదీశారు మీరు చిల్లర రాజకీయాలు చిల్లర చేష్టలు మానుకోవాలని చంద్రహితవు చెప్పారు పోలీసులు అడ్డం పెట్టుకొని అధికారం జులుము చూపడం కాదన్నారు. వచ్చే 2029 ఎన్నికల్లో ప్రజలు తీర్పు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని జోష్యం చెప్పారు. నిత్యం గోవర్ధన్ రెడ్డి జపం తప్ప మీ నోటి నుండి వేరే మాట రావడం లేదని గోవర్ధన్ రెడ్డి రాముడు లాంటి వాడిని చంద్ర కితాబు నిచ్చారు మా నాయకుడు జోలికి వస్తే తస్మాత్ జాగ్రత్త అని చంద్ర వార్నింగ్ ఇచ్చారు. ఇదే ప్రెస్ మీట్ లో మాజీ జడ్పిటిసి దాసరి భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ సర్వేపల్లి తెలుగు యువత అధ్యక్షులు రాజా గౌడ్ మాట్లాడిన తీరు బాగాలేదని మండిపడ్డారు రాజా ఓజిలి మండలం వెంకటరెడ్డి పాలెం గ్రామంలో రాజా గౌడ్ తండ్రిని చెట్టు కట్టేస్తే గూడూరు నుండి పెద్దలు వెళ్లి విడిపించుకొచ్చారని అక్కడి నుంచి ఇక్కడికి వచ్చి మా గోవర్ధన్ రెడ్డి అనే స్థాయా.. నీదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మా నేత మాజీ మంత్రివర్యులు కాకాని గోవర్ధన్ రెడ్డి ఇల్లు ముట్టడి చేస్తానని శబదాలు పలుకుతున్నావు నీకు అంతా సీను లేదని నీకోసమే ఈ ప్రెస్ మీట్ నిన్ను టార్గెట్ అని గౌడ్ చెప్పారు. కాకాని గోవర్ధన్ రెడ్డి అజాతశత్రువు అనే అలుపెరుగని యోధుడని జగన్ తర్వాత జగన్ అంతటివాడని గోవర్ధన్ రెడ్డి పొగుడుతూ రాజా గౌడ్ పై దుమ్మెత్తి పోశారు. ఇల్లు ముట్టడి చేస్తే ఇక్కడ ఎవరు చూస్తూ ఊరుకోరని నిన్ను కాపాడడానికి మనుషులు ఎవరు ఉండరని ఈరోజు నీకోసమే ఈ ప్రెస్ మీట్ పెట్టామని నీ అంత చూస్తామని దాసరి భాస్కర్ గౌడ్ తన ప్రెస్ మీట్ లో ఊగిపోయారు చంద్రమోహన్ రెడ్డిని చూసుకుని రాజా గౌడ్ అవా కులు చవాకులు పెలుతున్నాడని ఇక్కడ గౌడ్ కమ్యూనిటీ అంతా కలిసిమెలిసి అందరితో రైతులతో కలిసి మెలిసి ఉంటామని నీలాంటి వల్ల రైతులకు వ్యతిరేకమై కల్లు గీసుకునేందుకు చెట్టు కూడా ఇవ్వడం మానేశారని వై. కా పా బి. సి. నేత కుడుముల వెంకట రమణయ్య కోపప డ్డారు.రాజా గౌడ్ మండల వెంకటరెడ్డి పాలెం ముఖం చల్లగా మనుబోలు కొచ్చి విద్వేషం రెచ్చగొడుతున్నాడని ఆరోపించారు. ఇలా మాట్లాడవద్దని హితవు చెప్పారు. వైకాపా ప్రభుత్వంలో ఒక లక్ష ఇరవైఎనిమిది వేల రూపాయలు రాజా గౌడ్ కుటుంబం లబ్ధి పొందిందని మా నాయకుడు గోవర్ధన్ రెడ్డి అనుకొని ఉంటే నీకు ఆ డబ్బులు వచ్చేవానే వైకాపా యువ నేత దాసరి మహేంద్ర వర్మ ప్రశ్నించారు. వైయస్సార్ చేయూత అమ్మ ఒడి వంటి పథకాలు ద్వారా మీ కుటుంబానికి లబ్ధి జరిగిందని విశ్వాసం లేకుండా స్థాయి మరిచి మా నాయకుడిని విమర్శించడం తగదని అన్నారు. జట్ల కొండూరుఉప సర్పంచ్ ఆవుల తులసిరామ్ యాదవ్ మాట్లాడుతూ కాగితాల పూరు గ్రామానికి లిఫ్ట్ ద్వారా సాగునీరు పంపిణీ చేసే ప్రయత్నాన్ని రైతులతో కలిసి పొట్టేలు కాలువ వద్ద మా నాయకుడు గోవర్ధన్ రెడ్డి వచ్చాడని చెప్పారు.వై. కా. పా ప్రభుత్వంలో ఎప్పుడైనా సాగునీరు ఎద్దడి రావడం లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీళ్లు ఇచ్చిన సందర్భాలు లేవని తులసి చెప్పారు. కేవలం లిఫ్ట్ పేరుతో బిల్లులు దండుకోవడానికి పన్నాగం పన్నారని తులసి ఆరోపించారు. తెలుగు గంగ జలాశయంలో కండ్లేరు ద్వారా చెరువులకు నీళ్లు ఇవ్వలేక చేతకాక లిఫ్ట్ పేరుతో డ్రామాలాడుతున్నారని తులసి




మండిపడ్డారు. అరించి పైపు లో మోటర్తో ఎంతకాలం నీళు ౣ లిఫ్ట్ చేసి నాలుగు చెరువుల కింద పంటలు కాపాడుతారనినిలదీశారు సిగ్గు,చరం ఉండాలని చీరలు కట్టుకొని కూర్చొమని తులసిఅగ్రహం వ్యక్తం చేశారు . తెలుగు గంగ జలాశయం ద్వారా నీళ్లు ఇచ్చి కాగితాలపూరు ఇవ్వాల్సింది పోయి కనుపూరు కాలువ ఆయకట్టు నుండి నీళ్లు ఇవ్వడమేమిటిని తులసి ప్రశ్నించారు. రాజా గౌడు నీ స్థాయి మరిచి మా నాయకుడిని మాట్లాడుతున్నావు జాగ్రత్తగా ఉండమని హెచ్చరించారు కోసూరు కోటేశ్వరరావు మాట్లాడుతూ మా నేత కాకాని గోవర్ధన్ రెడ్డిని అనే స్థాయి నీది కాదని నీ సంగతేందో మేము చూసుకుంటామని హెచ్చరించారు. వచ్చేది 2029 సంవత్సరంలో వైకాపా ప్రభుత్వమే అప్పుడు మీ సంగతి తేలుస్తామని బీసీ నేత వైకాపా నాయకుడు చల్ల నవకోటి మాస్ వార్నింగ్ ఇచ్చారు అప్పుడు మిమ్మల్ని ఎవరు కాపాడుతారో చూస్తామని చెప్పారు. పరిమళశివ రామ్ మాట్లాడుతూ కోదండరాంపురం నడిరోడ్డులో అడ్డంగా ఎన్టీఆర్ బొమ్మ పెట్టారని విమర్శించారు.రాజా గౌడ్. సాని వెంకట రమణయ్య ను ప్రజలు అసహ్యించుకుంటున్నారని ఇలాంటి చర్యలు మానుకోవాలని అన్నారు. హైకోర్టు ఆర్ అండ్ బి ని ఈ నేతలు దిక్కరించి ప్రజల దగ్గర విమర్శలు పాలు అయ్యారని శివరామన్నారు కాకాని గోవర్ధన్ రెడ్డి ఇల్లు ముట్టడి చేస్తే చూస్తూ ఊరుకోమని ఇక్కడ ఉండేదంతా యువ రక్తం అని శివరాంఅన్నారు. అందరూ మిమ్మల్ని అసహ్యించుకుంటున్నారని తాము ఎన్టీఆర్ బొమ్మ పెట్టడానికి వ్యతిరేకం కాదని అన్నారు.ఈ ప్రెస్ మీట్ లో మనబోలు టౌన్ అధ్యక్షులు ముంగర రవీందర్ రెడ్డి. గిద్దంటి రమణయ్య. కొమ్మలపూడి సర్పంచ్ బందెల వేణు. యనమల అంకయ్య.వెంకట రమణా రెడ్డి ఓలిపి శ్రీనివాసులు ఉచ్చూరు కమలాకర్ రెడ్డి. గుర్రం ప్రభాకర్. పూండ్ల రవి. నిరంజన్. పెంచలయ్య. సప్పరం శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవారి పుష్కరిణిలో తెప్పోత్సవాల ట్రయల్ రన్

తిరుమల/ ఫిబ్రవరి 24 (జన సంఘర్షణ):

తిరుమలలో ఫిబ్రవరి 26 నుండి మార్చి 2వ తేదీ వరకు సాలకట్ల తెప్పోత్సవాలు జరుగనున్న నేపథ్యంలో సోమవారం సాయంత్రం స్వామి పుష్కరిణిలో తెప్పల ట్రయల్‌రన్ నిర్వహించారు. టీటీడీ అదనపు ఈవో శ్రీ సి.హెచ్.వెంకయ్య చౌదరి ఈ కార్యక్రమంలో పాల్గొని ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు ఈవో మీడియాతో మాట్లాడుతూ తెప్పోత్సవాలకు తెప్పలను పూర్తిగా సిద్ధం చేసినట్టు తెలిపారు. ఇంజినీరింగ్, విద్యుత్, ఆలయ అధికారులతో కలిసి తెప్ప సామర్థ్యాన్ని పరిశీలించినట్లు చెప్పారు. తొలిరోజు సీత లక్ష్మణ ఆంజనేయ సమేతంగా శ్రీరామచంద్రమూర్తి, రెండో రోజు రుక్మిణీ సమేత కృష్ణస్వామి తెప్పలపై విహరిస్తారని వివరించారు. చివరి మూడురోజులు శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామివారు తెప్పలపై భక్తులకు దర్శనమిస్తారని తెలిపారు. మొదటి మూడు రోజులు మూడుసార్లు, 4వ రోజు ఐదుసార్లు, చివరిరోజు ఏడుసార్లు తెప్పలపై ఉత్సవ మూర్తులు విహరించి భక్తులను అనుగ్రహిస్తారని చెప్పారు. కాగా తెప్పోత్సవాల కారణంగా ఫిబ్రవరి 26, 27 తేదీల్లో సహస్రదీపాలంకార సేవ, ఫిబ్రవరి 28న, మార్చి 01, 02వ తేదీల్లో ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టీటీడీ రద్దు చేసింది. ఈ తెప్పోత్సవాల ట్రయల్ రన్‌లో శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం, ఈఈలు శ్రీనివాసరావు, సుధాకర్, డిఈ చంద్ర శేఖర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## ముస్లిం సోదరులతో రంజాన్ మాసం సందర్భంగా ఆత్మీయ సమావేశం నిర్వహించిన డి.ఎస్.పి. సయ్యద్ మొహమ్మద్ అజీజ్

కార్వేటినగరం (జన సంఘర్షణ):



కార్వేటినగరం మండలం పోలీస్ స్టేషన్ ముస్లిం సోదరులతో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు రంజాన్ మాసంలో ఎంతో పవిత్రంగా ఉపవాసం చేస్తూ, పరస్పరం సోదర భావంతో మెలగాలని, మతసామరస్యం పెంపొందించాలని,ఈ రంజాన్ మాసం సందర్భంగా ఏ సమయంలో అయినా పోలీసు సిబ్బంది అందుబాటులో ఉంటారని చెప్పడం జరిగింది ముస్లిం సోదరులు అందరికీ ముందస్తుగా రంజాన్ మాసం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ముస్లిం సోదరులు డి.ఎస్.పి. మొహమ్మద్ అజీజ్ ,సి.ఐ.హనుమంతప్ప ,ఎస్.ఐ.తేజస్విని డిజైన్ చేయాలా ,ఘనంగా సన్మానించి ధన్యవాదాలు తెలిపారు..కార్యక్రమంలో ముస్లిం సోదరులు ఢంకా పూలన్ సాహెబ్,అబ్దుల్ రెహ్మాన్ ,షర్ఫుద్దీన్,యాకూబ్ ఖాన్,ఢంకా నియాజ్,సాజిద్ బాషా,షాజహాన్ ఖాన్,ేషక్ సందాని, ఖలందర్, జైలాబ్దీన్, రియాజ్, సోహైల్, పాల్గొన్నారు..

## తిరుపతి - కాట్పాడి విభాగంలో ఇంజనీరింగ్ పనుల కారణంగా రైలు సర్వీసులలో పలు మార్పులు

తిరుపతి/ ఫిబ్రవరి 24 (జన సంఘర్షణ):




దక్షిణ రైల్వే ఫిబ్రవరి 23 నుండి ఏప్రిల్ 13 వరకు తిరుపతి – కాట్పాడి విభాగంలో ఇంజనీరింగ్ పనుల కారణంగా రైలు సర్వీసులలో పలు మార్పులు ప్రకటించింది. దీనికి సంబంధించిన ముఖ్యాంశాలు ఇక్కడ ఉన్నాయి: రైళ్ల రద్దు: తిరుపతి–కాట్పాడి (67205), కాట్పాడి–తిరుపతి (67210) మధ్య నడిచే వీజువీఖ రైళ్లు ఫిబ్రవరి 23, 27; మార్చి 2, 6, 9, 13, 16, 20, 23, 27, 30; మరియు ఏప్రిల్ 3, 6, 10, 13 తేదీల్లో పూర్తిగా రద్దు చేయబడ్డాయి.పాక్షిక రద్దు మరియు షార్ట్–టెర్మినేషన్: విల్లుపురం–తిరుపతి ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ (16854) పైన పేర్కొన్న తేదీలలో కాట్పాడి వరకు మాత్రమే నడుస్తుంది. అంటే కాట్పాడి – తిరుపతి మధ్య ఈ రైలు పాక్షికంగా రద్దు చేయబడింది.తిరుపతి–విల్లుపురం ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ (16853) కూడా అదే తేదీలలో తిరుపతికి బదులుగా కాట్పాడి నుండే సాయంత్రం 4:45 గంటలకు తన ప్రయాణాన్ని ప్రారంభిస్తుంది. ప్రయాణికులు తమ ప్రయాణానికి ముందు రైలు వేళలను ఒకసారి సరిచూసుకోవాలని రైల్వే శాఖ సూచించింది.

## గంజాయి ముఠా అరెస్టు రిమాండ్ కు తరలింపు

వరదయ్యపాలెం (జన సంఘర్షణ):



మండలకేంద్రంలోని అవంతి కాలనీ సమీపంలో గంజాయి ముఠా అక్రమ కార్యకలాపాలం నిర్వహిస్తున్నారని అందిన సమాచారం మేరకు వరదయ్యపాలెం ఎస్సై మల్లికార్జున తన సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. దాడుల సమయంలో కొంతమంది నిందితులు పారిపోగా, ఏడు మంది పట్టుబడ్డారు. సూళ్లూరుపేట మండలం మన్నారుపోలూరు కు చెందినవారు మొద్దు హరికృష్ణ, తొండా ప్రసాద్,చరణ్ తేజ, తుపాకుల ప్రతాప్, సాయివెల్, మహమ్మద్ కల్లీమ్, చరణ్ కుమార్ లను అదుపులోకి తీసుకున్నారు.ఈ సందర్భంగా ఈరోజు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్సై మల్లికార్జున వివరాలు వెల్లడించారు.అవంతి కాలనీ వద్ద పట్టుబడ్డ నిందితుల వద్ద నుండి:నాలుగు కిలోల గంజాయినాలుగు సెల్ ఫోన్లు, రెండు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పట్టుబడ్డ ఏడుగురిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు చెప్పారు. అలాగే, ఎస్పీ ఆదేశాల మేరకు మండలంలో గంజాయి అక్రమ రవాణా, వాడకంపై ఉక్కు పాదం మోపుతున్నామని, ఎవరైనా సమాచారం అందిస్తే తక్షణమే దాడులు నిర్వహిస్తామని హెచ్చరించారు. ముఖ్యంగా యువత వ్యసనాల బారిన పడి తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, తల్లిదండ్రులు తమ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఎస్సై సూచించారు.

## కండిషన్ బస్సులు ఏర్పాటు చేయాలి

సదుం ఫిబ్రవరి 24 (జన సంఘర్షణ):



సదుం నుంచి కందూరు, నిమ్మనపల్లె మీదుగా మదనపల్లెకు వెళ్లే ఆర్టీసీ బస్సు సర్వీసు మంగళవారం మరమ్మతులకు గురై స్థానిక ప్రభుత్వ పాఠశాల వద్ద నిలిచిపోయింది. ఈమార్గంలో మదనపల్లె డిపో నుంచి కేవలం ఒక బస్సు సర్వీసు మాత్రమే రాకపోకలు సాగిస్తోంది. అది కూడా మరమ్మతులకు గురై నిలిచిపోవడంతో ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కండీషన్ బస్సులు నడిపేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం
తెలుగు దినపత్రిక
బుధవారం
25 ఫిబ్రవరి 2026

## ముస్లిం సోదరులతో రంజాన్ మాసం సందర్భంగా ఆత్మీయ సమావేశం లో డి.ఎస్.పి. సయ్యద్ మహమ్మద్ అజీజ్

కార్వేటి నగరం, జన సంఘర్షణ



కార్వేటినగరం మండలం పోలీస్ స్టేషన్ నందు ఈరోజు ముస్లిం సోదరులతో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు రంజాన్ మాసంలో ఎంతో పవిత్రంగా ఉపవాసం చేస్తూ, పరస్పరం సోదర భావంతో మెలగాలని, మతసామరస్యం పెంపొందించాలని,ఈ రంజాన్ మాసం సందర్భంగా ఏ సమయంలో అయినా పోలీసు సిబ్బంది అందుబాటులో ఉంటారని చెప్పడం జరిగింది ముస్లిం సోదరులు అందరికీ ముందస్తుగా రంజాన్ మాసం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ముస్లిం సోదరులు డి.ఎస్. సయ్యద్ మహమ్మద్అజీజ్కి, సి.ఐ.హనుమంతప్ప కి, ఎస్.ఐ.తేజస్విని కి ,ఘనంగా సన్మానించి ధన్యవాదాలు తెలిపారు.. కార్యక్రమంలో ముస్లిం సోదరులు ఢంకా పూలన్ సాహెబ్,అబ్దుల్ రెహ్మాన్ ,షర్ఫుద్దీన్,యాకూబ్ ఖాన్,ఢంకా నియాజ్,సాజిద్ బాషా,షాజహాన్ ఖాన్,షేక్ సందాని, ఖలందర్, జైలాబ్దీన్, రియాజ్, సోహైల్, పాల్గొన్నారు..

## బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేస్తున్న... బొజ్జల రిషితా రెడ్డి.

తొట్టంబేడు ఫిబ్రవరి 24 జన సంఘర్షణ :



శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషిత రెడ్డీ ఆధ్వర్యంలో, అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న తొట్టంబేడు మండలం లోని బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన కుటుంబాలకు బొజ్జల రిషితా రెడ్డి వారి ఇళ్ల వద్దకే వెళ్లి చెక్కులు అందజేశారు.తొట్టంబేడు మండలంలో 19 మంది లబ్ధిదారులకు మొత్తం 12,29,918 రూ.చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రావెళ్ల మునిరాజా నాయుడు, ఎంపీడీవో సురేంద్రనాథ్,కన్నలి బ్రదర్స్, మాజీ జెడ్పిటిసి వెంకటాచలం, టిడిపి మహిళలు, జెడ్పిటిసి భర్త మునిరత్నం, ఉన్నం ప్రసాద్ నాయుడు, తదితర నాయకులు, అధికారులు, పాల్గొన్నారు.

## ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన నగిరి డిఎస్పి

కార్వేటినగరం ఫిబ్రవరి 24 జన సంఘర్షణ :




కార్వేటి నగరం రాజా కుమారస్వామి రాజా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షా కేంద్రాన్ని నగిరి డిఎస్పి సయ్యద్ అహ్మద్ అజీజ్ తనిఖీ నిర్వహించారు. రెండవ సంవత్సరం కార్యక్రమంలో 265 పరీక్షలకు హాజరు కావలసి ఉండగా దీనిలో 14 మంది గైరాజరైనట్లు చీఫ్ సూపర్డెంట్ స్వరూప తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీసీ కెమెరా పర్యవేక్షణలో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. డిపార్ట్మెంట్ అధికారిగా బ్రహ్మానందం, పరీక్ష కేంద్రాల వద్ద 144 శిక్షణ అమల్లో ఉన్నట్లు ఆయన తెలిపారు. పరీక్షలు పెరిగే సమయంలో జిరాక్స్ దుకాణాలు మూసివేయాలని తెలిపారు. వీరి వెంట సిఐ హనుమంతప్ప, ఎస్సై తేజస్విని, సిబ్బంది పాల్గొన్నారు.

# విష వలయంలో సోషల్ మీడియా..

### సంపాదకీయం.

జన సంఘర్షణ : సంపాదకీయం.



నేటి ఆధునిక సమాజానికి అందివచ్చిన అద్భుత సాంకేతిక సాధనం సోషల్ మీడియా. యూట్యూబ్, ట్విట్టర్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రాం, వాట్సప్ ఇలా ఒకటి రెండూ కాదు, లెక్కకు మించిన ప్లాట్ఫామ్స్ అందుబాటులోకొచ్చాయి. ఫలితంగా ఇంటి విషయాల నుండి ప్రపంచ రాజకీయాల వరకు అన్నీ క్షణాల్లోనే మనకు అందుబాటులో ఉంటున్నాయి. అయితే సోషల్ మీడియాలోని మంచినే ఎంచుకుంటే అదో అవకాశాల సింహద్వారం. కానీ చెడును ఎంచు కుంటే మాత్రం అది విషవలయం. ఇప్పుడు మంచిచెడుల విచక్షణ లోపించడమే ఆందోళక రంగా మారింది ఇతరుల జీవితాలపై విచక్షణ లేని విశ్లేషణలు, అర్థంపర్థం లేని వ్యాఖ్యానాలు చేసే ప్రబుద్ధులు కొందరైతే... ఎవరికి వారు తమ ఆనం దాన్ని పంచుకున్నా దానికి విపరీతార్థాలు తీసి, అసభ్యకరమైన కామెంట్లు చేసే నీచులు మరికొం దరు. ఇది ప్రస్తుతం ఓ ధోరణిగా ప్రబలిపోవడం, మనుషుల్లో ఒక విపరీతంగా మారిన పర్వర్షన్కి సోషల్ మీడియా వేదికగా మారిపోవడం మన కళ్లముందరి విషాదం

హిమబిందు హైదరాబాద్ విషవలయంగా సోషల్ మీడియా..!

ఇటీవల ఓ ప్రబుద్ధుడు ఓ తండ్రీకూతుళ్ల వీడియోపై తన సోషల్ హ్యాండీల్లో చేసిన వికృత చేష్టలు తీవ్ర చర్చనీయాంకమైన సంగతి తెలిసిందే. ఇంతకీ ఆ వీడియోలో ఏముందంటే.. తండ్రి తన ప్యాంటు బెల్టు తీస్తుండగా కూతురు భయపడుతూ దూరంగా పోతుంది. చివరికి అతను బెల్టును ఊయంగా మార్చడం, ఆ పాప ఆనందంగా అందులో కూర్చుని ఊగడంతో ఆ వీడియో ముగుస్తుంది. కేవలం నిమిషం నిడివిగల ఆ వీడియోలో తండ్రి బెల్టు విప్పడంలో ఏదో ఉహించి, అనుచితా 'మైన, అసభ్యకరమైన వ్యాఖ్యలకు దిగజారాడా నీచుడు. తండ్రీకూతుళ్ల బంధాన్ని కూడా ఒక సెక్సువల్ యాక్టివిటీ కింద ట్రీట్ చేసిన మూర్ఖుడిపై అనేక విమర్శలు వెల్లువెత్తడం, కొందరు ప్రముఖులు సైతం స్పందించడంతో ఎట్టకేలకు జైలుపాలయ్యాడు. కానీ ఇటువంటి నీచులు మన చుట్టూ వేలు లక్షల్లో తయారై ఉన్నారే..! వారిని నియంత్రించడమెలా?ఇలాంటివి మన చుట్టూ రోజుకి కొన్ని వేలల్లోనే అంటే అతిశయోక్తి కాదేమో: సాధారణంగా తమ జీవితంలో ఏం జరుగుతున్నదనే దానికన్నా పక్కవాడి జీవితంలో ఏం జరుగుతోందో తెలుసుకోవాలనే కుతూహలం మనుషుల్లో ఎక్కువ. ముఖ్యంగా సెలబ్రిటీలు, అందుబోనూ సినీతారల పట్ల ఈ ఆసక్తి మరీ ఎక్కువ. ఈ బలహీనతను ఆసరా చేసుకుని ప్రముఖుల జీవితాలపై ఇంటర్వ్యూలు ఇస్తూ వీడియోలు చేస్తూ తమ ఉదరపోషణ, వృత్తి మనుగడ కొనసాగిస్తున్న "పెద్దమనుషులు" తక్కువేమీలేరు. యూట్యూబ్ ఛానళ్ల పుణ్యమాని ఇలాంటి వాళ్లు ఇటీవల పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చారు. సీనియర్ జర్నలిస్టుల ముసుగులో వీరుచేసే హడావుడి అంతా ఇంతా కాదు. సినీతారలు పెళ్లి చేసుకుని విడిపోవడానికి చీశీ కారణాలేంటో ఆసక్తి గొలిపేలా వివరిస్తారు. హీరోలకూ హీరోయిన్లకూ మధ్య సంబంధాలను అంటగడుతూ దగ్గరుండి చూసినట్టే చెస్తారు. ఈ కోవకే చెందిన ఓ "పెద్దమనిషి" సీనియర్ జర్నలిస్ట్ అనే పేరుతో ఓ యూట్యూబ్ ఛానెల్ కలిసి ఓ వీడియో చేశాడు. అందులో ఓ స్టార్ హీరో మాజీ భార్యపై చాలా అనుచితంగా మాట్లాడారు. దానికి ఆమె ఇలా స్పందించింది..."అంకుల్... మీరు నా పేరు స్మరిస్తూ నా గురించి మాట్లాడుతూ కొంత డబ్బు సంపాదిస్తున్నందుకు సంతోషిస్తున్నాను. కానీ మీరు ఆ డబ్బు మీ స్వంత ప్రతిభతో అనుభవంతో ఆదర్శవంతంగా సంపాదిస్తే బాగుండేది. కానీ మీరు అలాంటి కష్టమేదీ లేకుండా, కేవలం ఒక కుర్చీలో కూర్చుని సినీనటుల గురించి చర్చలు చేస్తూ, కబుర్లు చెబుతూ సంపాదిస్తున్నారు. ఇంత వయసొచ్చినా మీ స్థాయి ఇలా ఉందంటే నాకు జాలేస్తోంది. నేనెప్పుడూ మిమ్మల్ని కలవలేదు. నేనెవరో కూడా మీకు తెలియదు. అయినా మీరు నా గురించి ఇంటర్వ్యూలు చేస్తూనే ఉన్నారు. సమాజానికి ఎం చెప్పదలుచుకున్నారు. అంకుల్... దయచేసి మీకు భూమి మీద మిగిలివున్న సమయాన్నైనా సద్వినియోగం చేయండి" అని హితవు పలికారు.దీన్నిబట్టి అర్థమవుతున్నదేమిటి? వీరికి నిజానిజాలతో సంబంధమే లేదు. అవి ఆయా కుటుంబాలను క్షోభకు గురిచేస్తాయన్న బాధ అంతకంటేలేదు. కేవలం పుకార్లను ఆధారం చేసుకుని కథనాలను అల్లేస్తారు. అదేంటో... ఆయా చానళ్ల యాజమాన్యాలు కూడా ఇవేవీ పట్టించుకోవు. వాళ్లకి కావాల్సింది వ్యూసూ న్యూసే తప్ప అందులో నిజమెంత అబద్ధమెంత ఇక సోషల్ మీడియాలో ఆధ్యాత్మిక ప్రవచనకారులది మరో ప్రహసనం. ఇది మరీ ప్రమాదం. వీరైతే స్త్రీలు ఎలాంటి బట్టలు వేసుకోవాలి? ఎలా వేసుకోవాలి? జుట్టు ఎంత పెంచుకోవాలి? ఎలా ముడి వేసుకోవాలి? చివరికి సామాజిక, ఆర్థిక వ్యవహారాలలో ఎలా ప్రవర్తించాలో కూడా నిర్ధేశిస్తారు. ఈ వ్యాఖ్యానాలకు మద్దతుగా పురాణాలను వల్లిస్తారు. ఒకవైపు స్త్రీని శక్తి రూపమంటూనే మరోవైపు స్త్రీ పురుషుడికి రంగి బతకాలంటారు . "పవిత్ర" పురాణాలు చెప్పే నోటితోనే పైటకొంగుల ముచ్చట్లు చెబుతారు. ఆశ్చర్యమేమిటంటే ఈ "చాదస్తపు మాటలు" విని ఈసడించుకోవాల్సిన జనాలు ఇప్పుడు వాటినే చాటంత చెవులేసుకొని వింటున్నారు. వీళ్ల వెలుగుబాటు రాజకీయ శూన్యంలో జరగటం పదేండ్లుగా ఈ దేశంలో తిరిగి పునాదులు వేసుకుంటున్న ఓ భావజాల వ్యాప్తిలో భాగంగా జరుగుతున్నదిని గమనిస్తే తప్ప దీని ప్రమాద తీవ్రత బోధపడదు. అనేదానితో పనేలేదు. ఇటీవల సినిమా ప్రమోషన్లో భాగంగా చేసిన ఫేక్ వీడియోని ఆధారం చేసుకుని.. ఓ లేడీ కమెడియన్ పట్ల కూడా తన ఇంటర్వ్యూలో అనుచిత వ్యాఖ్యలం చేసిన "సేనియర్ జర్నలిస్ట్" ఉదంతం చర్చనీయాంశమైంది. చివరికి ఆమె నుండి అతను తీవ్ర హెచ్చరికను ఎదుర్కోవాల్సి వచ్చింది. మనచుట్టూ ఇలాంటి ఉదంతాలు ఎన్నో..! వాటి వెనుక ఆవేదనలు ఇంకెన్నో...! వేదనలు ఎందుకంటే, ఈ ప్రబుద్ధులు ఇవేవీ తమ ఇంట్లో కూర్చోని గునుక్కోవడం లేదు. పబ్లిక్ ప్లేస్లో కూర్చొని ఇతరుల జీవితాలను చర్చిస్తున్నారు. వ్యక్తిగత గోప్యతను భగ్నం చేస్తున్నారు. బతుకుల్ని బజారులో పెట్టి వారి జీవించే హక్కుపైనే దాడి చేస్తున్నారు. ఈ దాడులకు ప్రధానంగా మహిళలే బాధితులు కావడం ఇక్కడ గమనించాల్సిన అంశం. ఇలాంటి వారివల్ల సమాజానికి ఎ ప్రయోజనమూ లేకపోగా మన అభిప్రాయాలకీ, ఆలోచనలకీ, అభిరుచులకీ ఏకాంతమే లేకుండా పోతోంది. ఇదివరకు మనం ఉత్తరం రాస్తే ఎవరికి రాశామో వాళ్లకు మాత్రమే అవి చేరేది. కానీ ఇవాళ సామాజిక మాధ్యమాల్లో ఆ పరిస్థితి లేదు. ఎవరైనా ఒక ఈమెయిల్లో గానీ, ఫోమలోగానీ, ప్రయివేట్ మెసేంజర్లో గానీ ఎవరితోనైనా తమ ఆలోచనల్ని పంచుకుంటే, అది పూర్తిగా వారి ప్రయివేట్ వ్యవహారం. కానీ అది కూడా ఎవరో రికార్డు చేసి పబ్లిక్కి వైరల్ చేస్తారు. ఎవరికివాళ్లు ఇతరుల జీవితాలపై తమవైన తీర్పులు ప్రకటిస్తుంటారు. ఎవరూ అడక్కుంగానే అభిప్రాయాల్ని గుమ్మరిస్తారు. మనుషుల ఉద్వేగాలతో చెలగాట మాడుతుంటారు. వాటిని చూసి మరికొందరు బాధతో, కోపంతో, ఆశాంతితో, ఆవేశంతో అల్లాడిపోతుంటారు. తమ ఏకాంతాన్ని, ఆనందాన్ని, ఆలోచనల్ని భగ్నం చేసుకొని చింతిల్లుతారు. ఈ క్రమాన తమకు తెలియకుండానే డిప్రెషన్కు గురై అల్లాడేవా బందరో..! లేదని, గత ఇక సోషల్ మీడియాలో ఆధ్యాత్మిక ప్రనచనకారుంది మరో ప్రహసనం ఇది మరీ ప్రమాదం. వీరైతే స్త్రీలు ఎలాంటి బట్టలు వేసుకోవాలి? ఎలా వేసుకోవాలి? జుట్టు ఎంత పెంచుకోవాలి? ఎలా ముడి వేసుకోవాలి? చివరికి సామాజిక, ఆర్థిక వ్యవహారాలలో ఎలా ప్రవర్తించాలో కూడా నిర్దేశిస్తారు. ఈ వ్యాఖ్యానాలకు మద్దతుగా పురాణాలను వల్లిస్తారు. ఒకవైపు స్త్రీని శక్తి రూపమంటూనే మరోవైపు స్త్రీ పురుషుడికి భంగి బతకాలంటారు "పవిత్ర పురాణాలు చెప్పే నోటితోనే పైటకొంగుల ముచ్చట్లు చెబుతారు. ఆశ్చర్యమేమిటంటే ఈ "చాదస్తపు మాటలు" విని ఈసడించుకోవాల్సిన జనాలు ఇప్పుడు వాటినే చాటంత చెప్పులేసుకొని వింటున్నారు. వీళ్ల వెలుగుబాటు రాజకీయ శూన్యంలో జరగటం లేదని, గత పదేందుగా ఈ దేశంలో తిరిగి పునాదులు వేసుకుంటున్న భావజాల వ్యాప్తిలో భాగంగా జరుగుతున్నదని గమనిస్తే తప్ప దీని ప్రమాద తీవ్రత బోధపడదు. ఈ గాలి ఇప్పుడు తెలుగు నేల మీద కూడా వీస్తుంటే ఈ ప్రవచనకారుల స్వరం మరింత పెరుగుతోంది. వేల ఏండ్లుగా సమాజాన్ని అణిచివేయడానికి వాడుకున్న భావజాలాన్ని కొత్త సీసాలో పాత మత్తు'గా ఆధ్యాత్మికత పేరిట సామాజిక వేదికల నుండి ప్రవచిస్తున్నారు. ఆశ్చర్యంగా అణిచివేత, దోపిడీ, పీడనకు గురవుతున్న వర్గాల ప్రజలే వీరికి భజనపరులుగా మారుతుండటం ఆందోళన కలిగిస్తున్నది. ఈ ప్రవచనకారుల పనంతా మతం మత్తును సుతిమెత్తగా వరనరానికి ఎక్కించడం, సాంప్రదాయం పేరిట కట్టుబాట్లతో మనిషి స్వేచ్ఛను, సమాజ పురోగతిని అడ్డుకోవడమే. ఇంకా చెప్పాలంటే హిందూత్వ ఫాసిజానికి భావజాలరంగాన్ని సిద్ధం చెయ్యడమే. వీరు రూపంలో ఒక్కో విధంగా కనిపిస్తున్నప్పటికి, సారంలో అంతా ఆధ్యాత్మికత ముసుగులో ఆధిపత్యాన్ని నిర్మాణం చేసి, దానిని నిత్యజీవితంలో భాగం చేసేవాళ్లే పురాణాలనే చరిత్ర చేయడం, దాని ద్వారానే మంచి, చెడులను నిర్మాణం చేయడం వీరి ఉపదేశాల అంతస్సారం. నీతి, నిజాయితీ, సత్యం, ధర్మం పుక్కిటి అన్నీ పురాణాల ఆధారంగానే నిర్ణయిస్తారు. జాగ్రత్తగా గమనిస్తే తప్ప దీని వెనుక రాజకీయాలేంటో అర్థం కావు. సామాజిక మాధ్యమం వేదికగా మార్కెట్ శక్తులు, మతోన్మాద శక్తులు కలిసి మనిషి ఏకాంతంలోకి చొచ్చుకు వచ్చిన పర్యవసనమిది. 'అసలు నేనేమిటి? నాకు ఏం కావాలి? నా దుఃఖం, బాధ, ఆనందం, విషాదం వేటితో ముడిపడివున్నాయి! అని ఎప్పుడైనా ఆలోచిస్తున్నామా? అందుకు అవకాశమే లేకుం డా మన సమయం కబ్జాకు గురవుతోంది అనవసరాలను అవసరాలుగా భ్రమింపజేసి మనిషి సర్వశక్తుల్ని హరించే మహామాయమేయ వ్యూహాల్లో మనుషులు చిక్కుపడుతున్నారు. ఇప్పుడు ఈ ఉచ్చును ఛేదించడమే సమాజం ముందున్న సవాలు.




Printed, published and owned by **Rachamallu Madhavi** Printed at **Kranthi Printing Press**, 42/603/1/1-a, Mj Colony, Street no 5, Mjcolony, Moulali Secundrabad, and Published from h.no: 10-10-117/150, Nayi brahmana colony. Neerugonda Hanuman road, Nagaram Nizamabad (m&d) 503001, Telangana, Editor : **Rachamallu Madhavi**. **RNI Reg No :tel/2024/89323,** Cell 6305026524, Email:janasangarshana@gmail.co